జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, అడ్వర్టైజ్‌మెంట్ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 20 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

### రాయలసీమకు

# రతనాల సీమగా మారుస్తాం

- వేరుశనగ వేస్తే ఒకప్పుడు ఖర్చు కూడా రాని పరిస్థితి
- ప్రస్తుతం పుష్కలంగా పంటలు పండుతున్నాయ్
- ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం
- కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు చేశాం
- నీటి సమర్ధ నిర్వహణ అంశంపై అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

రాయలసీమ ప్రాంతంలో వేరు శనగ విత్తనాలు వేస్తే ఖర్చు కూడా రాని పరిస్థితి ఉండేది. నష్ట పోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నాం. ఇప్పుడు ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇవ్వడంతో సస్యశ్యామలంగా తయారవుతోంది. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. నీటి సమర్ధ నిర్వహణ అంశంపై శుక్రారం అసెంబ్లీలో జరిగిన చర్చలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరు, నల్గొండ జిల్లాల్లోనూ తీవ్రమైన నీటి కొరత ఉండేది. శ్రీశైలం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా ఎత్తిపోతల ఏర్పాటు చేసి నీళ్లు ఇచ్చాం. హంద్రీ నీవా ద్వారా కుప్పం వరకు నీటిని తీసుకెళ్లాం. దేశంలో నదుల అనుసంధానం చేస్తే అందరికీ ప్రయోజనం కలుగుతుందని చెబితే సురేశ్ ప్రభు నేతత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రాష్ట్రాల్లో ఇంట్రా లింకింగ్ ఆఫ్ రివర్స్ చేపడతారు... ఆ తర్వాత గంగా కావేరిని అనుసంధానించే ప్రక్రియ చేపడతారు. అందుకే దేశంలో తొలిసారిగా - మిగతా3లో



# ఏమిటీ రాక్షసత్వం?

- మెడికల్ కాలేజీలను అమ్మేస్తుంటే ప్రశ్నించకూడదా?: వైఎస్ జగన్
- ప్రజల తరపున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా?
- వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు?
- లాఠీచార్జ్‌లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు?"
- ప్రజల తరపున గొంతెత్తితే అణచివేస్తారా?
- మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా?

**తాడేపల్లి**

ఈ రాష్ట్రంలో అసలు ప్రజాస్వామ్యం అనేది ఉందా? అంటూ చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. 'ఛలో మెడికల్ కాలేజీ' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేయటంపై వైఎస్ జగన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రజల తరపున నిరసన తెలిపే రాజ్యాంగ పరమైన హక్కులను కాలరాస్తారా? అంటూ ఎక్స్ వేదికగా నిలదీశారు. "చంద్రబాబూ.. ప్రజారోగ్య రంగాన్ని, పేదల ఆరోగ్య భద్రతను కాపాడుకునేందుకు, మెడికల్ కాలేజీల - మిగతా3లో




## నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

- మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా?
- ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా?
- ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం.
- మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు



## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే

- "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది
- అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది
- ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు
- ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం"



# భారత్ దాడి నిజమే

- కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడి
- తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు
- భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం
- ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పాకిస్థాన్

# ప్లాస్టిక్ నిషేధిస్తాం

- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో అవగాహన కల్పిస్తాం
- శాసనసభలో డిప్యూటీ సీఎం పవన్
- పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు
- రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం
- వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి.
- కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా



**అమరావతి**

రాష్ట్రంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌పై నిషేధం ఉందని.. క్షేత్రస్థాయిలో అది సరిగా అమలు జరగడం లేదని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి ప్రశ్నకు పవన్ సమాధానం ఇచ్చారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణానికి చాలా నష్టం జరుగుతోంది. అసెంబ్లీలో కూడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు జరగడం లేదు. ఫ్లెక్సీలను కూడా నిషేధించాలి. కానీ.. చాలా మంది ఉపాధి కోల్పోతారని ఆలోచిస్తున్నాం. బయోడీగ్రేడబుల్ - మిగతా3లో



## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్

- బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా ప్రకటించాలన్న అభ్యర్థనను అడ్డుకున్న అగ్రరాజ్యం
- పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి
- ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన
- తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు

### పశువైద్యుల నియామక భర్తీని

# పాతరేసిన వైసీపీ

- 2017, 2018 కాలంలో చంద్రబాబు చొరవతో స్థానాలను భర్తీ చేశామన్న మంత్రి అచ్చెన్నాయుడు
- గత ఐదేళ్లలో పశుసంవర్ధక శాఖ అభివృద్ధి కుంటుపడిందని మండిపాటు
- పశువైద్య విద్యార్థుల స్టైఫండ్ పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిది
- రాష్ట్రంలో పాడి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేదు.. గ్రామ స్థాయిలో వెటర్నరీ అసిస్టెంట్లు సేవలందిస్తున్నారు
- త్వరలోనే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి ప్రణాళిక
- పశుపోషణ ద్వారా మెరుగైన ఆర్థిక జీవితం సాధ్యమవుతుందని వెల్లడించిన మంత్రి అచ్చెన్న

**అమరావతి**

వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల పాటు పశుసంవర్ధక శాఖకు తాళాలు వేసి పశువైద్యుల నియామక భర్తీకి సంబంధించి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదని, పాడి రైతులు, పశువుల సంరక్షణ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. శుక్రవారం అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ 2014-2019 సమయంలో సీఎం చంద్రబాబు చొరవతో పశువైద్యుల నియామక భర్తీకై నోటిఫికేషన్ ఇచ్చి 2017 సంవత్సరంలో 303, 2018లో మరొక నోటిఫికేషన్ ఇచ్చి 223 వెటర్నరీ డాక్టర్స్ పోస్టులు బర్తీ చేశామని తెలిపారు. 2024 ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీ ఉన్నాయి, ఎలా రిక్రూట్ చేయాలనేది ఆర్థిక శాఖకు నివేదిక అందచేశామని, - మిగతా3లో





## అమెరికాలో మాంద్యం ముప్పు

- ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది.
- ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం
- వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు
- కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరుగుతోంది.

# నెలాఖరున మోడీ ట్రంప్ భేటీ

**న్యూఢిల్లీ :** సుంకాల యుద్ధం మధ్య, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య సమావేశం సాధ్యమేనా? ఇద్దరు నాయకుల మధ్య సమావేశం భారతదేశం-అమెరికా సంబంధాలను పునరుద్ధరిస్తుందా? అనేక ప్రశ్నలు ఉన్నాయి. వాటికి సమాధానాలు భారతీయులకే కాకుండా మొత్తం ప్రపంచం కూడా ఎదురుచూస్తోంది. ప్రధాని మోదీ-ట్రంప్ త్వరలోనే కలుసుకోబోతున్నట్లు సమాచారం. మలేసియా వేదికగా మోదీ-ట్రంప్ మధ్య ద్వైపాక్షిక భేటీ జరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం ఇరుదేశాధినేతలు మొదటిసారి భేటీ కాన్నారు.ఆపరేషన్ సిందూర్‌పై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు, భారత్‌పై భారీగా సుంకాల విధింపు వేళ ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. వచ్చే నెల అక్టోబర్‌లో మలేషియాలో జరగనున్న ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై అందరి దృష్టి నెలకొంది. ఈ సందర్భంగా ఇద్దరు నేతల మధ్య ముఖాముఖి సమావేశం జరిగే అవకాశం ఉంది. అయితే ఈ నెల చివర్లో న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం (జఔఉం) సమావేశానికి ప్రధాని మోదీ హాజరు కావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.అయితే, మలేషియాలో ట్రంప్-మోదీ సమావేశం గురించి ఇప్పటివరకు అధికారిక చర్చలు జరగలేదు. అంతేకాకుండా, ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి ఇద్దరు నాయకుల హాజరును ఇటు భారత్ అటు అమెరికా అధికారికంగా ప్రకటించలేదు. అయినప్పటికీ, ప్రధానమంత్రి మోదీ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతున్నట్లు సమాచారం. ఈసారి కూడా ఆయన పాల్గొనే అవకాశం ఎక్కువగా ఉంది. ఇంతలో, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శిస్తారని మలేషియా ప్రధానమంత్రి దాతుక్ సెరి అన్వర్ ఇబ్రహీం ధృవీకరించారు. "అధ్యక్షుడు ట్రంప్ వచ్చే నెలలో మలేషియాను సందర్శించి 47వ ఆసియాన్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతానని ఫోన్



చేశారు" అని అమ్ బ్యాంక్ గ్రూప్ స్వర్ణోత్సవ వేడుకల్లో మలేషియా ప్రధాని అన్వర్ అన్నారు.ఈ శిఖరాగ్ర సమావేశానికి చైనా ప్రధాన మంత్రి లీ కెకియాంగ్ కూడా హాజరవుతారు. ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం (అక్టోబర్ 26-28) సందర్భంగా మోదీ, ట్రంప్ కలుసుకుంటే, నవంబర్‌లో భారతదేశంలో జరగనున్న క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సమావేశానికి సన్నద్ధం కావడంలో అది కీలకం కావచ్చు. క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ట్రంప్ భారతదేశాన్ని కూడా సందర్శించవచ్చని భావిస్తున్నారు. ప్రధాని మోదీ, డోనాల్డ్ ట్రంప్ ఎప్పుడు, ఎక్కడ కలుసుకుంటారు? దీపావళి నాడు ఈ ఇద్దరు స్నేహితులు కలుస్తారా? అన్నదీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.ఇటీవల భారతదేశంలో నియమితులైన అమెరికా రాయబారి సెర్గియో గోర్, అధ్యక్షుడు ట్రంప్ క్వాడ్ శిఖరాగ్ర సమావేశానికి, ముఖ్య నాయకుల సమావేశానికి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. అయితే, ఆయన ఎటువంటి తేదీలను నిర్ధారించలేదు. గతంలో, జూన్ 17న జరిగిన ఫోన్ సంభాషణలో, ట్రంప్ భారతదేశాన్ని సందర్శించాలన్న ప్రధాని మోదీ ఆహ్వానాన్ని అంగీకరించారు. ప్రస్తుతం, ట్రంప్ ప్రయాణ ప్రణాళికలకు సంబంధించి భారతదేశానికి వాషింగ్టన్ నుండి ఎటువంటి అధికారిక సూచనలు అందలేదు. ఇప్పుడు అందరి దృష్టి మలేషియాలో జరిగే ఆసియాన్ శిఖరాగ్ర సమావేశంపై ఉంది. ఇక్కడ ట్రంప్-మోదీ మధ్య సమావేశం ప్రపంచ దౌత్యానికి ప్రధాన సంకేతంగా మారబోతుంది.

# భారత్ దాడి నిజమే

**లాహోర్ :** పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్రవాద సంస్థల గుట్టు ఒక్కొక్కటిగా రట్టవుతోంది. కొన్ని రోజుల క్రితం జైషే మహమ్మద్ (జేఈఎం) కమాండర్ భారత సైన్యం దాడుల గురించి నిజాలు వెల్లడించగా, తాజాగా లష్కరే తోయిబా (ఎల్ఈటీ) వంతు వచ్చింది. భారత సైన్యం జరిపిన 'ఆపరేషన్ సిందూర్' దాడిలో తమ ప్రధాన స్థావరం పూర్తిగా ధ్వంసమైందని లష్కరే కమాండర్ ఖాసిం స్వయంగా అంగీకరించడం సంచలనం సృష్టిస్తోంది. ఈ ఒప్పుకోలు వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాకిస్థాన్ మరోసారి అంతర్జాతీయంగా ఇరకాటంలో పడింది.సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక వీడియోలో, లష్కరే కమాండర్ ఖాసిం పాకిస్థాన్‌లోని మురిద్కేలో నిర్మాణంలో ఉన్న ఒక ప్రదేశం ముందు నిలబడి మాట్లాడాడు. "భారత్ జరిపిన దాడిలో ధ్వంసమైన మర్కజ్ తైబా శిథిలాలపై నేను నిలబడి ఉన్నాను. దీని పునర్నిర్మాణ ప్రక్రియ కొనసాగుతోంది. దేవుడి దయతో, ఈ మసీదును మునుపటి కంటే పెద్దదిగా నిర్మిస్తాం" అని పేర్కొన్నాడు. గతంలో ఈ స్థావరంలో ఎందరో ముజాహిదీన్లు, తలబాలు శిక్షణ పొంది విజయం సాధించారని కూడా ఖాసిం అంగీకరించాడు.ఈ ఏడాది మే 7న జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు 26 మంది పౌరులను హతమార్చిన ఘటనకు ప్రతీకారంగా, భారత సైన్యం 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్థాన్, పీవోకేలోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఏకకాలంలో దాడులు జరిపింది. ఇందులో భాగంగానే మురిద్కేలోని లష్కరే ప్రధాన కార్యాలయాన్ని ధ్వంసం చేసింది. అయితే, ఆ భవనాన్ని ఉగ్రవాద సంస్థ ఇకపై ఉపయోగించడం లేదని పాకిస్థాన్ బుకాయించే ప్రయత్నం చేసింది.మరో వీడియోలో లష్కరే తోయిబా



డిప్యూటీ చీఫ్ సైపుల్లా కసూరి మాట్లాడుతూ మురిద్కే స్థావరం పునర్నిర్మాణానికి పాకిస్థాన్ ప్రభుత్వం, సైన్యం నిధులు సమకూరుస్తున్నాయని చెప్పడం గమనార్హం. ఈ వాదనలకు బలం చేకూరుస్తూ లష్కరే తన ప్రధాన కార్యాలయాన్ని రహస్యంగా పునర్నిర్మిస్తోందని భారత నిఘా వర్గాలు కూడా ధ్రువీకరించాయి. 2026 ఫిబ్రవరి 5న (కశ్మీర్ సాలిడారిటీ డే) ఈ కొత్త భవనాన్ని ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.గతంలో జైషే మహమ్మద్ కమాండర్ మసూద్ ఇలియాస్ కశ్మీరీ కూడా ఇలాగే ఒక వీడియోలో మాట్లాడుతూ బహావల్‌పూర్‌పై జరిగిన దాడుల్లో జేఈఎం చీఫ్ మసూద్ అజార్ కుటుంబం 'ఛిన్నాభిన్నమైంది' అని అంగీకరించాడు. ఆపరేషన్ సిందూర్‌లో చనిపోయిన వారి అంత్యక్రియలకు పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ స్వయంగా జనరల్స్‌ను పంపారని కూడా అతను తెలిపాడు. ఇలా ఉగ్రవాదులే స్వయంగా నిజాలు బయటపెడు తుండటంతో, ఉగ్రవాదానికి అండగా నిలుస్తున్న పాకిస్థాన్ వైఖరి మరోసారి బహిర్గతమైంది.

# అమెరికాలో మాంద్యం ముప్పు


**న్యూయార్క్ :** అమెరికాలో మాంద్యం ముప్పు పెరుగుతోంది, కాబట్టి అక్కడి కేంద్ర బ్యాంకు యూఎస్ ఫెడరల్ రిజర్వ్ కీలక నిర్ణయం తీసుకుంది. ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు ప్రకటించింది. అంటే ఇప్పుడు అమెరికాలో రుణాలు తీసుకోవడం మునుపటి కంటే కొంచెం చౌకగా ఉంటుంది. ఈ సంవత్సరం చివరి నాటికి మరో రెండుసార్లు వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని ఫెడరల్ రిజర్వ్ సూచించింది. వాస్తవానికి, అమెరికాలో జాబ్ మార్కెట్ గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయి. కొత్త ఉద్యోగాల కల్పన వేగం నెమ్మదించింది. నిరుద్యోగం పెరిగుతోంది. కాబట్టి, వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్టుబడులు, వినియోగాన్ని ప్రోత్సహించాలనుకుంటోంది. రుణాలు, హోమ్ లోన్ల ఇఓఎ తగ్గుతుంది. దీనివల్ల ప్రజల ఖర్చు చేసే సామర్థ్యం పెరుగుతుంది. విదేశీ పెట్టుబడిదారులు మళ్ళీ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల వైపు మొగ్గు చూపవచ్చు, దీనివల్ల స్టాక్ మార్కెట్లో వృద్ధి ఉండవచ్చు. బంగారం-చమురు వంటి వస్తువుల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు.ఉద్యోగ సృష్టి మందగించడం, పని గంటలు తగ్గడం, నల్లజాతి కార్మికుల్లో నిరుద్యోగం పెరగడంపై పెరుగుతున్న ఆందోళనల వేళ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాయిటర్స్ పేర్కొంది. ఈ హెచ్చరిక సంకేతాలతో నిర్ణయం తీసుకున్నట్టు ఫెడరల్ రిజర్వ్ చైర్ జెరోమ్ పావెల్ అన్నారు. "ప్రమాదరహిత మార్గాలు లేవు . ఏమి చేయాలో చాలా స్పష్టంగా లేదు" అని పావెల్ వ్యాఖ్యానించారు, ఫెడ్ గరిష్ట ఉపాధి లక్ష్యంతో ద్రవ్యోల్బణ నియంత్రణను సమతుల్యం చేయాలి అని పేర్కొన్నారు.



నిరుద్యోగ రేటును స్థిరంగా ఉంచడానికి అవసరమైన స్థాయి కంటే నియామక వేగం పడిపోయిందని పావెల్ అంగీకరించారు. పరిమిత నియామకాలు, తొలగింపులలో స్వల్ప పెరుగుదలతో కలిపి, నిరుద్యోగం త్వరగా మరింత పెరుగుతుందని హెచ్చరించారు. "మైనారిటీ నిరుద్యోగం పెరుగుతుండటాన్ని చూస్తున్నారు. మొత్తం మీద తక్కువ జీతాల ఉద్యోగ సృష్టితో పాటు, మార్జిన్‌లో, కార్మిక మార్కెట్ బలహీనపడుతోందని తెలుస్తోంది. ఇకపై అది మృదువుగా ఉండాల్సిన అవసరం లేదు," అని ఆయన అన్నారు.అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న రేటు తగ్గింపు, ఆర్థిక వ్యవస్థ వృద్ధిని ప్రోత్సహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రేట్లను మరింత తగ్గించడానికి మార్గం సుగమం చేస్తుందని విశ్లేషకులు గురువారం తెలిపారు.

బెంచ్‌మార్క్ వడ్డీ రేటును 4 శాతం నుంచి 4.25 శాతం శ్రేణికి తీసుకువచ్చే కోతను ప్రకటిస్తూ, ఈ సంవత్సరం మరో రెండు కోతలు ఉండవచ్చని ఫెడ్ సూచించింది.వడ్డీ రేటు తగ్గింపు, స్వల్పకాలిక మెచ్యూరిటీల కోసం ప్రభుత్వ సెక్యూరిటీల జారీని సమతుల్యం చేయడం ద్వారా కంపెనీలు, సాధారణంగా ఆర్థిక వ్యవస్థకు రుణ ఖర్చులు తగ్గించడం ద్వారా ఆశించిన ప్రభావాన్ని పొందవచ్చని సహ వ్యవస్థాపకుడు విశాల్ గోయెంకా అన్నారు."ఈ ఆర్థిక సంవత్సరంలో మరిన్ని రేటు కోతల అంచనాతో బాండ్లలో పెట్టుబడి పెట్టడానికి మంచి సమయం" అని ఆయన పేర్కొన్నారు.మార్సెల్లస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్‌లో గ్లోబల్ ఈక్విటీస్ హెడ్ అరిందం మండల్ ప్రకారం, ఈఖాఓఅ చర్య 25 బేసిస్ పాయింట్ల కోతతో అంచనాలకు అనుగుణంగా ఉంది, అవసరమైతే మిగిలిన సంవత్సరంలో మరో 2 కోతలను సూచిస్తుంది.ఈ సంవత్సరం చివరి నాటికి నిరుద్యోగిత రేటు 4.5 శాతానికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నందున ఉద్యోగాల సంఖ్య కీలకం. సుంకాల కారణంగా ధరలు స్వల్పకాలంలో పెరుగుతాయని మాత్రమే కాకుండా, ద్రవ్యోల్బణం 2 శాతం కంటే ఎక్కువగా ఉంటుందని వారు అంచనా వేస్తున్నందున ద్రవ్యోల్బణం ఆధారిత వ్యాఖ్యానం ఆసక్తికరంగా ఉంది, ఇది 2027 వరకు ఫెడ్ లక్ష్య ద్రవ్యోల్బణం. ఇది 7 సంవత్సరాల వరుస ద్రవ్యోల్బణం లక్ష్యం కంటే ఎక్కువగా ఉంటుందని సూచిస్తుంది" అని ఆయన వివరించారు.

## అఫ్గాన్ భవిష్యత్తు వారి చేతుల్లోనే



ఇంటర్నెట్ డెస్క్: అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరాన్ని మళ్లీ స్వాధీనం చేసుకుంటామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. దీనిపై తాజాగా చైనా స్పందించింది. బాగ్రాంలో అమెరికా మళ్లీ పాగా వేసే నిర్ణయాన్ని అఫ్గాన్ ప్రజలకు వదిలేయాలని అభిప్రాయపడింది. వారి భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని పేర్కొంది. "అఫ్గాన్ ప్రాదేశిక సమగ్రత, సార్వభౌమాధికారాన్ని చైనా గౌరవిస్తుంది. అఫ్గాన్ భవిష్యత్తు అక్కడి ప్రజల చేతుల్లోనే ఉంది. ప్రాంతీయ ఉద్రిక్తతలను పెంచడం వల్ల మద్దతు లభించదు. ప్రాంతీయ స్థిరత్వం కోసం సంబంధిత పక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయని ఆశిస్తున్నాం" అని చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ పేర్కొన్నారు. బ్రిటన్ పర్యటనలో భాగంగా ప్రధాని కీర్ స్టార్మర్‌తో భేటీ అనంతరం మాట్లాడిన డొనాల్డ్ ట్రంప్.. అఫ్గానిస్థాన్‌లోని బాగ్రాం వైమానిక స్థావరంలో మళ్లీ పాగా వేయాలని భావిస్తున్నామని చెప్పారు. ప్రత్యర్థి చైనా అణ్వాయుధ తయారీ కేంద్రాలకు అతి దగ్గరగా ఉంటుందని, కేవలం గంట వ్యవధిలో వెళ్లవచ్చన్నారు. మరోవైపు, అఫ్గాన్ నుంచి తమ బలగాలను ఉపసంహరించుకున్న వెంటనే తాలిబాన్ ప్రభుత్వంతో చైనా దౌత్య సంబంధాలు ఏర్పరచుకుందని, చమురు వెలికితీత, కాపర్ గని పునరుద్ధరణ కోసం పెట్టుబడులు పెట్టిందని అగ్రరాజ్యం చెబుతోంది.

## పాకిస్థాన్‌కు అగ్రరాజ్యం అమెరికా షాక్



**న్యూ డిల్లీ :** పాకిస్థాన్ కు అగ్రరాజ్యం అమెరికా షాకిచ్చింది. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ని విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించాలంటూ యూఎన్ భద్రతా మండలిలో చైనా,పాక్ చేసిన అభ్యర్థనను అమెరికా అడ్డుకుంది. బలూచ్ ఆర్మీ, మజీద్ బ్రిగేడ్‌పై ఆంక్షలు విధించాలంటూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో పాక్-చైనా ఉమ్మడి బిడ్‌ను సమర్పించాయి. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్ శాశ్వత ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఐఎస్ఐఎల్-కె, అల్ ఖైదా, తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్, బలోచ్ ఆర్మీ, మజీద్ బ్రిగేడ్ సహా పలు ఉగ్రవాద గ్రూపులు ఆఫ్ఘనిస్థాన్ కేంద్రంగా తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్ నుంచి ఉద్భవిస్తున్న ఉగ్రవాదం పాక్ ప్రాథమిక జాతీయ భద్రతకు ముప్పుగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ అభ్యర్థన మేరకు ఆ ఉగ్రసంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే, పాక్-చైనా చేసిన ఈ అభ్యర్థనను యూఎస్, యూకే, ఫ్రాన్స్ అడ్డుకున్నాయి. ఈ గ్రూపులను ఉగ్ర సంస్థలుగా గుర్తించడానికి తగిన ఆధారాలు లేవని పేర్కొన్నాయి.కాగా, పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ పర్యటన వేళ.. బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తిస్తూ అమెరికా నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. బీఎల్‌ఏని 2019లోనే.. 'స్పెషల్లీ డెజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్‌డీజీటీ)' జాబితాలో చేర్చిన అమెరికా.. మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్‌ఏలో భాగంగానే భావిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో గతనెల కీలక ప్రకటన చేశారు.ఇటీవలే కాలంలో బీఎల్‌ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్ పాక్‌లోని పలు ప్రాంతాల్లో వరుస దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. పాక్ సైన్యమే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు నిర్వహిస్తోంది. 2024లో కరాచీ ఎయిర్‌పోర్ట్, గ్వాదర్ పోర్ట్ అథారిటీపై బీఎల్‌ఏ దాడులు చేపట్టింది. ఇక ఈ ఏడాది అంటే 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ చేసి దాదాపు 300 మంది ప్యాసింజర్లను బందీలుగా చేసుకుంది. పాక్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి వారిని విడిపించింది. ఈ రైలు హైజాక్ ఘటనలో 31 మంది పౌరులు, పాక్ సైనికులు చనిపోయారు. ఇలా వరుస దాడులతో బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా గుర్తించాలని పాక్ కోరుతూ వస్తోంది.

## రష్యాలో భారీ భూకంపం

**మాస్కో :** రష్యాలో అర్ధరాత్రి భారీ భూకంపం సంభవించింది. పెట్రోపావ్లోవ్స్-కామ్చట్కా ప్రాంతంలో భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై ఈ భూకంపం తీవ్రత 7.8గా నమోదు అయినట్లు అమెరికా జియోలాజికల్ సర్వే



తెలిపింది. భారీ భూకంపం సంభవించడంతో సునామీ వార్నింగ్ జారీ చేసింది. పలుచోట్ల భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వివరాలు వెల్లడించలేదు.భారీ భూకంపం కారణంగా ప్రజలు భయాందోళనకు గురయ్యారు. భూకంపానికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇందులో ఇంట్లో ఫర్నిచర్, లైట్లు వేగంగా కదులుతున్నట్లు కనిపిస్తున్నాయి. వారం రోజుల కిందట కూడా రష్యాలో భారీ భూకంపం సంభవించింది. కామ్చట్కా ప్రాంతంలో 7.4 తీవ్రతతో భూకంపం సంభవించింది. అనంతరం అధికారులు సునామీ హెచ్చరిక జారీ చేశారు. ఇండోనేషియాలోనూ శుక్రవారం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 6.3గా నమోదైంది. సెంట్రల్ పపువా ప్రావిన్స్, పశ్చిమ పపువాలో శుక్రవారం వేకువ జామున పలుచోట్ల భూమి కంపించింది. 28 కి.మీ దూరంలో, 10 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది.రష్యాలోని కామ్చట్కాలో సంభవించిన భూకంపం వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రోడ్ల మీద ఆపిన కార్లు సైతం భూకంపం తీవ్రతకు ఊగిపోవడం వీడియోలో చూడవచ్చు. వరుస భూకంపాలతో ఈ ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

# రాయలసీమకు రతనాల సీమగా మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

నదుల అనుసంధానాన్ని చేపట్టిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఏపీలో 1.06 కోట్ల ఎకరాలకు నీటిని అందిస్తున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక రూ. 12 వేల కోట్లు ఖర్చు పెట్టాం. మొత్తం ఐదేళ్లలో రూ. 60 వేల కోట్లను జలవనరుల శాఖకు ఖర్చు చేస్తాం. 94 శాతం రిజర్వాయర్లలో నీళ్లు నింపిన జలవనరుల శాఖకు అభినందనలు.
డిసెంబరు 25 నాటికి పోలవరం దయాఫ్రమ్ వాల్ పూర్తి
నీటిని సమర్థంగా నిర్వహిస్తే కరవు అనే మాట రాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎక్కడికక్కడ భూగర్భ జలాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సరైన వినియోగంతో రాష్ట్రంలో 700 టీఎంసీల మేర భూగర్భ జలాలు పెరుగుతాయని చెప్పారు. పదేళ్లలో 439 టీఎంసీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినట్లు తెలిపారు. డిసెంబరు 25 నాటికి పోలవలం దయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తామని వెల్లడించారు. కుప్పం ప్రాంతానికి నీళ్లు తరలించి జలహారతి ఇవ్వడంతో తన జన్మ సార్థకమైందన్నారు. "పోలవరం నిర్మాణంలో సమస్యలు అధిగమిస్తూ వచ్చాం. గత పాలనలో ప్రాజెక్టు దయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది. దీనికి మళ్లీ రూ.వెయ్యి కోట్లు ఖర్చు చేసే పరిస్థితి ఏర్పడింది. డిసెంబరు 25 నాటికి పోలవలం దయాఫ్రమ్ వాల్ పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా వంశధార వరకు నీళ్లు తరలించవచ్చు. రూ.960 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు 75 శాతం పూర్తయ్యాయి. అక్టోబరులోనే అనకాపల్లి వరకు ఈ జలాలు తీసుకొస్తాం. రూ.1425 కోట్లతో ఈ ప్రాజెక్టును పోలవరం కుడి కాలువతో అనుసంధానించాం.
1040 టీఎంసీల నీళ్లు ప్రస్తుతం నిల్వ ఉన్నాయి. తుంగభద్ర లాంటి ప్రాజెక్టుల్లో గేట్లు కొట్టుకు పోయాయి. వాటర్ యూజర్స్ కమిటీలకు కూడా కూటమి అధికారంలోకి వచ్చాకే ఎన్నికలు నిర్వహించి ప్రతినిధుల్ని నియమించాం. రాష్ట్రంలో భూగర్భ జలాలను కూడా పెంచడానికి చర్యలు చేపట్టాం. ఈసారి 2.1 శాతం వర్షపాతం తక్కువగా పడింది. గతంతో పోలిస్తే 1.5 మీటర్ల మేర భూగర్భ జలాలు పెరిగాయి. ప్రస్తుతం 8.43 మీటర్ల మేర భూగర్భజలాలు ఉన్నాయి. 697 టీఎంసీల నీరు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే నిల్వలు పెరిగాయి. భూమినే జలాశయంగా మార్చుకోవాలి. సమర్ధ నీటి నిర్వహణ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న చెరువులను నింపడం, భూగర్భజలాలను రీఛార్జి చేసుకోవాలి. గతంలో కొండలు, అటవీ ప్రాంతాల్లో ట్రెంచ్ లు తవ్వించాం. ఫాం పాండ్స్ ఏర్పాటు చేసుకోవటం లాంటి ప్రక్రియలు చేపట్టాలి. నీటిని సమర్ధవంతంగా మేనేజ్ చేసుకుంటే కరవు అనే మాట రాష్ట్రంలో ఉండదు. ఏపీని కరవు రహిత రాష్ట్రంగా తయారు చేసే బాధ్యత కూటమి తీసుకుంటుంది. రాష్ట్ర విభజన తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. జూన్ 2 తేదీ కంటే ముందే 7 ముంపు మండలాలను కలపాలని ప్రధానిని కోరాను. పార్లమెంటు సమావేశాని కంటే ముందు ముంపు మండలాలు కలుపుతూ ఆర్డినెన్సును తెచ్చాం. ఆ నిర్ణయంతోనే పోలవరం ప్రాజెక్టు ముందుకు వెళ్లింది. భూసేకరణ, కాంట్రాక్టుల వివాదాలు, కుడి కాలువ లాంటి సమస్యలను దాటుకుని 2019 నాటికి 72 శాతం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేశాం. స్పెల్ వే, స్పిల్ ఛానల్, గేట్లు, కాఫర్ డ్యామ్ పనులు, కుడి కాలువ పనులు



వందశాతం పూర్తి చేశాం. 2019%-%24 మధ్య పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులు 3.84 శాతం మాత్రమే. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి నీళ్లిస్తాం. గతంలో రూ.400 కోట్లతో దయాఫ్రం వాల్ ను నిర్మించాం. గత పాలకుల అసమర్థ పాలన వల్ల పోలవరం దయాఫ్రం వాల్ కొట్టుకు పోయింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని కేంద్ర జలసంఘం చెప్పినా గత పాలకులు వినలేదు. 2025 డిసెంబరు నాటికి దయాఫ్రం వాల్ పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనుల్ని రూ. 960 కోట్లతో టెండర్లు పిలిచాం. దీనిని పూర్తి చేసి ఉత్తరాంధ్రకు నీళ్లిస్తాం. రూ.894 కోట్ల నిధులు నిర్వాసితులకు నిధులు ఇచ్చాం. పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా 439 టీఎంసీల నీటిని కష్ణా డెల్టాకు తరలించాం. పొదుపు చేసిన నీటిని శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించి నీరిచ్చాం. గత ప్రభుత్వంలో పట్టిసీమ ఎత్తిపోతలను వినియోగించలేదు. సీబీఎన్ కు పేరు రాకూడదనే ప్రజాధనంతో కట్టిన పట్టిసీమను వాడకుండా వదిలేశారు. ప్రజావేదికను కూల్చేసి విధ్వంసంతో పాలన ప్రారంభించారు. 1987లో ఎన్టీఆర్ సంకల్పించిన హంద్రీనీవా కాలువ ద్వారా 738 కిలోమీటర్ల నీటిని తరలించి చిట్టచివరి ప్రాంతానికి తీసుకెళ్లాం. వందరోజుల్లోనే రూ. 3800 కోట్లను మంజూరు చేసి 3850 క్యూసెక్కుల నీటిని పారిస్తున్నాం. పులివెందుల చెరువుకు కూడా నీటిని కూటమి ప్రభుత్వమే ఇస్తోంది. హంద్రీనీవాపై ఇప్పటి వరకూ రూ.13 వేల కోట్ల రూపాయల మేర ఖర్చు పెట్టాం. 40 టీఎంసీల మేర నీటిని తరలించుకోవచ్చు. 468 చెరువులను నింపే ప్రయత్నం చేస్తున్నాం. రాయలసీమలోని అన్ని రిజర్వాయర్లలోనూ నీటిని నింపేలా ప్రణాళికలు చేసుకున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.

# ఎట్టకేలకు మౌనం వీడిన ధర్మాన

**శ్రీకాకుళం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో యాక్టివ్ అయినట్లు సంకేతాలు పంపించారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ధర్మాన ప్రసాదరావు పెద్దగా కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలకు సైతం హాజరు కావడం లేదు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ లో ఉన్నారా? లేదా? అన్న అనుమానం కూడా కలిగింది. ఒకానొక దశలో ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తు కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెబుతారని కూడా ప్రచారం నడిచింది. ముఖ్యంగా జనసేనలో చేరుతారని టాక్ నడిచింది. కానీ 15 నెలలు అవుతున్న ఆయన రాజకీయ నిర్ణయంలో ఎటువంటి సంచలనాలు నమోదు కాలేదు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ వచ్చారు ధర్మాన ప్రసాదరావు. ఈ తరుణంలో ఆయన మౌనం వీడారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. దీంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతారని స్పష్టమైంది. ఉమ్మడి ఏపీ లోనే సీనియర్ మోస్ట్ లీడర్ ధర్మాన ప్రసాదరావు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం సేవలందించారు. యువజన కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ ఇచ్చారు. తొలుత సర్పంచ్ గా, తరువాత ఎంపీపీగా, అటు తరువాత ఎమ్మెల్యేగా గెలిచి సుదీర్ఘకాలం మంత్రిగా కూడా వ్యవహరించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఆయన ప్రధాన అనుచరుడిగా వ్యవహరించారు. 2004 నుంచి 2014 వరకు సుదీర్ఘకాలం మంత్రిగా ఉండేవారు. తండ్రి అకాల మరణంతో కాంగ్రెస్ పార్టీని వీడారు జగన్ మోహన్ రెడ్డి. ఆ సమయంలో జగన్ వైఖరిని వ్యతిరేకించారు ధర్మాన ప్రసాదరావు. ఒకానొక సమయంలో జగన్మోహన్ రెడ్డి పై తీవ్ర వ్యాఖ్యలు కూడా చేశారు. కానీ 2014లో రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పార్టీ ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంది. దీంతో జగన్మోహన్ రెడ్డి గత్యంతరం లేని స్థితిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల కు ముందు వైసీపీలోచేరారు ధర్మాన ప్రసాదరావు. అప్పటికే ఆయన సోదరుడు కృష్ణదాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో



యాక్టివ్ రోల్ ప్లే చేస్తూ వచ్చారు. అప్పటివరకు జగన్ వైఖరిని వ్యతిరేకించిన ధర్మాన ప్రసాదరావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొన్నారు. ఆ ప్రభావం 2014 ఎన్నికల్లో పడింది. ధర్మాన సోదరులు ఇద్దరూ ఓడిపోయారు. అయితే ధర్మాన తన శక్తి యుక్తులను ఉపయోగించి 2019లో శ్రీకాకుళం జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేశారు. వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఖాయమని అంచనా వేసుకున్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం ధర్మాన ప్రసాదరావు సోదరుడు కృష్ణ దాస్ కు మంత్రి పదవి ఇచ్చారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ధర్మాన ప్రసాదరావు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండిపోయారు. విస్తరణలో చోటిచ్చేసరికి మళ్ళీ యాక్టివ్ అయ్యారు ధర్మాన ప్రసాదరావు. 2024 ఎన్నికల్లో తన రాజకీయ జీవితంలో ఎదురుకాని ఓటమి ధర్మాన ప్రసాదరావుకు ఎదురయ్యింది. టిడిపి అభ్యర్థిగా ఓ సామాన్య సర్పంచ్ బరిలో దిగగా.. 52 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు ధర్మాన ప్రసాదరావు. దీంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగితే తనకు భవిష్యత్తు ఉండదని భావించారు. తన కుమారుడికి రాజకీయ భవిష్యత్తు ఉండాలంటే జనసేనలో చేరడం ఉత్తమం అని భావించారు. ఒకానొక దశలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరుతారని.. రాజ్యసభ పదవి ఆఫర్ వచ్చిందని ప్రచారం నడిచింది. అయితే కూటమి పార్టీల నుంచి సానుకూలత లేకపోవడంతో ఆయన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగేందుకు దాదాపు సిద్ధపడినట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా కూటమి ప్రభుత్వంపై ధర్మాన విమర్శలు చూస్తుంటే ఆయన వైసీపీలో యాక్టివ్ అయినట్టు కనిపిస్తోంది. మరి చూడాలి ధర్మాన వ్యవహార శైలి ముస్ముందు ఎలా ఉండబోతుందో..

# కర్నూలులో గోల్డ్ మైన్
## ఆ గ్రామాలు.. బంగారం

దేశంలోనే మొట్టమొదటి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని ఆంధ్రప్రదేశ్‌లోనే త్వరలో అందుబాటులోకి రానున్నాయి. త్వరలోనే ఉత్పత్తి ప్రారంభించనున్నట్లు ఆ బంగారు గనిని నిర్వహిస్తున్న సంస్థ వెల్లడించింది. మొదట తక్కువ స్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించి.. ఆ తర్వాత దాన్ని భారీగా పెంచనున్నట్లు సదరు సంస్థ తెలిపింది. ఈ బంగారు గని పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే.. దేశ బంగారం అవసరాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటం కాస్త తగ్గుతుందని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.బంగారం అంటే భారత్‌లో కేవలం ఒంటిపై వేసుకునే ఆభరణాలుగా మాత్రమే కాకుండా.. అదో ఆస్తిగా కూడా భావిస్తారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో బంగారానికి అత్యంత ప్రాధాన్యత కూడా ఉంటుంది. అందుకే భారతీయులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేస్తారు. వాటిని అవసరమైన సమయాల్లో తాకట్టు పెట్టి.. డబ్బును తీసుకుంటారు. అయితే ప్రపంచంలోని అన్ని దేశాల కన్నా ఎక్కువగా బంగారాన్ని భారత్ వినియోగిస్తున్నా.. ఉత్పత్తిలో మాత్రం చాలా వెనకబడి ఉంది. ఇక మన దేశం.. విదేశాల నుంచి చమురు తర్వాత అత్యంత ఎక్కువగా దిగుమతి చేసుకునేది బంగారమే కావడం గమనార్హం. అయితే తాజాగా భారత్‌లోనే తొలి అతిపెద్ద ప్రైవేట్ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీయనున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిదిరాయి గ్రామాల్లో ఉన్న ఈ బంగారు గని నుంచి బంగారాన్ని వెలికితీసే ప్రాజెక్టును డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ (డీజీఎంఎల్) నిర్వహిస్తోంది. ఈ సంస్థ త్వరలోనే ఆ ప్రాంతంలో బంగారం ఉత్పత్తిని ప్రారంభించనుంది. ఈ గని దేశం బంగారు ఉత్పత్తిని గణనీయంగా పెంచనుందని నిపుణులు చెబుతున్నారు.ప్రస్తుతం ఏటా భారత్ సుమారు వెయ్యి టన్నుల బంగారాన్ని ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. చమురు తర్వాత బంగారం దేశంలో అత్యధికంగా దిగుమతి అయ్యే వస్తువు కావడం విశేషం. ప్రస్తుతం భారత్ మొత్తం బంగారు ఉత్పత్తి కేవలం 1.5 టన్నులు మాత్రమే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలోనే జొన్నగిరి బంగారు గని పూర్తిస్థాయిలో ఉత్పత్తిని ప్రారంభించడం భారత్‌కు బంగారం విషయంలో ఒక కీలక ముందడుగుగా మారుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.ఇక ఈ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్న జియోమైసోర్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్‌లో డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థకు వాటా ఉంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు ఇప్పటికే లభించాయని.. రాష్ట్ర అనుమతులు కూడా కోరుతున్నట్లు డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ ఎండీ హనుమ ప్రసాద్ గురువారం వెల్లడించారు. ఇక ఈ గనిని ప్రారంభించిన తర్వాత తొలి దశలో.. ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయనున్నట్లు అంచనా వేస్తున్నారు.

## ఏమిటీ రాక్షసత్వం.

-మొదటిపేజీ తరువాయి

ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, ప్రజల తరఫున, వారి గొంతును గట్టిగా వినిపిస్తూ, వారితో కలిసి వైఎస్సార్‌సీపీ యూత్, స్టూడెంట్ విభాగాల నేతృత్వంలో చేపట్టిన శాంతియుత ఆందోళనలు, ర్యాలీలను ఎందుకు పాశవికంగా అడ్డుకోవాలనుకున్నారు? లాఠీచార్జ్‌లు ఎందుకు చేశారు? గృహనిర్బంధాలు, అరెస్టులు ఎందుకు చేశారు?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. "మీరు స్కాములు చేస్తూ తరతరాల ప్రజల ఆస్తులైన గవర్నమెంటు మెడికల్ కాలేజీలను మీ అనుయాయులకు అమ్మేస్తుంటే వాటిని ప్రశ్నించకూడదా? ప్రజల తరఫున గొంతెత్తితే అణచివేస్తారా? మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఇటు అసెంబ్లీ వెలుపలకూడా మా పార్టీ ఎమ్మెల్సీలు నిరసన తెలుపుతుంటే పోలీసులచేత దౌర్జన్యం చేయించడం మీ బరితెగింపు కాదా? ఇది కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దాడులకు దిగుతారా? ఏమిటీ రాక్షసత్వం.
..మీరింతగా తెగబడినా ప్రజాప్రయోజనాల పరిరక్షణ కోసం మా పార్టీ ఆధ్వర్యంలో మా నాయకులు, వీరితో పాటు యువతీయువకులు, స్టూడెంట్లు తెగింపు చూపారు. ప్రజల పక్షాన నిలిచి అటు శాసన మండలిలోనూ, ఇటు మెడికల్ కాలేజీల ఆవరణలోనూ విజయవంతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. పేదల ఆరోగ్య భద్రత, పేద విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణ కోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకునేంత వరకూ పోరాటాలు మరింత ఉద్ధృతంగా కొనసాగుతాయి" అని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.


## ప్లాస్టిక్ నిషేధిస్తాం

-మొదటిపేజీ తరువాయి

ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాం. ప్లాస్టిక్ నిషేధంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తాం. అసెంబ్లీలో ఈ అంశంపై పూర్తిస్థాయి చర్చ జరగాలి. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు అని పవన్ కళ్యాణ్ అన్నారు. ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు" అని పవన్ అన్నారు.
ఉప్పలపాడు పక్షుల కేంద్రం విషయంలో చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు (పీసీబీ)లో ఎవరినీ నియమించలేదు. కాలుష్య నియంత్రణ స్థానిక సంస్థలతో సంబంధమున్న అంశం. పీసీబీలో ప్రత్యేకంగా ఉద్యోగులు లేరు. రాంకీ సంస్థకు షోకాజ్ నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకున్నాం. వెంటనే చర్యలు తీసుకుంటే చాలా కుటుంబాలు రోడ్డున పడతాయి. కాలుష్య నియంత్రణ బాధ్యత పరిశ్రమలదే కాదు.. ప్రజలు, అధికారులది కూడా. రాంకీపై నిర్ణయం తీసుకుంటే గత ప్రభుత్వంలా కక్ష సాధింపు అనే ప్రచారం జరిగే ప్రమాదముంది. పారిశ్రామికవేత్తలను భయపెట్టడం మా ఉద్దేశం కాదు.. కూర్చోబెట్టి సమస్యను చెబుతాం. గతం ప్రభుత్వంలా ఇప్పుడు జరగదు" అని పవన్ అన్నారు.

## పశువైద్యుల నియామక భర్తీని పాతరేసిన వైసీపీ

-మొదటిపేజీ తరువాయి



ఆదేశాలు రాగానే ఖాళీగా ఉన్నటువంటి పశు వైద్య డాక్టర్ల పోస్టులకు నోటీఫేకషన్ ఇచ్చి భర్తీ చేస్తామన్నారు. అప్పటివరకు రాష్ట్రంలో పశువైద్యానికి ఇబ్బందులు ఎదుర్కొకూడదని ప్రత్యాహ్నాయంగా గ్రామస్థాయిలో దాదాపుగా 6137 మంది వెటర్నరీ అసిస్టెంట్స్ చే వైద్యసేవలు అందచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పశు వైద్యుడు లేడనే మాట రాకుండా, పశు వైద్యానికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేశామని, ప్రస్తుతానికైతే ఏ సమస్య లేకుండా చర్యలు చేపట్టామని తెలియజేశారు. పశుసంవర్ధక సహాయకులు గ్రామస్థాయిలో రైతు సేవా కేంద్రాల్లో చురుగ్గా పనిచేస్తున్నారని, అందుబాటులో ఉన్న పశువైద్యుల సాంకేతిక మద్దతుతో సేవలు అందిస్తున్నారని అన్నారు.

**వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల ఖాళీలు భర్తీకి ప్రణాళిక**

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ల 293 ఖాళీలు భర్తీ చేసేందుకు 258 పోస్టులను నిర్ధారించి ఆర్థిక శాఖకు ప్రతిపాదించడం జరిగిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 24.84 కోట్లతో ప్రతిపాదనలు సత్వరమే చేపట్టాలని ఆర్థిక శాఖకు తెలియజేశామని, ఆదేశాలు రాగానే రిక్రూట్మెంట్ చేస్తామని అన్నారు. అదేవిధంగా తిరుపతిలోని వెంకటేశ్వర పశువైద్యశాలలో అండర్ గ్రాడ్యుయేషన్ , పీజీ, పిహెచ్డి విద్యార్థులకు అందచేసే స్టైఫండ్ చివరిసారిగా 2013 వ సంవత్సరంలో పెంచడం జరిగిందని, పది సంవత్సరాల తర్వాత కూటమి ప్రభుత్వంలోనే ఇటీవలే ఈ మూడు విద్యార్థులకు స్టైఫండ్ కూడా పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం యూజీ విద్యార్థులకు 7000 నుంచి 10,500 , పీజీ వాళ్లకు 9000 నుండి 13,500 , పీహెచ్డీ వాళ్లకి 10,000 నుండి 15,000 రూపాయలకు పెంచి వారి చదువుకి ఇబ్బంది లేకుండా చేశామని తెలిపారు. రాష్ట్రంలో కొన్ని పశువైద్యశాలలు మరమ్మత్తులకు గురయ్యాయని, కొన్ని చోట్ల ప్రైవేట్ బిల్డింగులలో హాస్పిటల్స్ నిర్వహిస్తున్నారన్న విషయం తన దృష్టికి వచ్చిందని మంత్రి అచ్చెన్న తెలిపారు. ఆధునీకరణ చేయాల్సిన పశు హస్పిటల్స్ ఎన్నో గుర్తించి, 434 పశు హాస్పిటల్స్ కి భవనాలు అవసరమని ఇందుకు ఆర్ ఐ డీఎఫ్ కింద, నాబార్డ్ కి ప్రతిపాదనలు పంపించామని, త్వరితగతిన అనుమతులు పొంది పనులు పూర్తిచేస్తామని తెలిపారు. కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలంలో పశువులు వింత వ్యాధితో చనిపోతున్నాయన్న సమాచారం తెలిసిన వెంటనే అప్రమత్తమై అధికార యంత్రాంగంతో మాట్లాడామని, 7 పశువులు చనిపోయాయని, సాంపిల్స్ కలెక్ట్ చేసామని తెలిపారు. వ్యాధి ఎలా సోకుతుందో అందుకు కారణాలు అన్వేషించి నివారణ చర్యలు చేపడతామని మంత్రి అచ్చెన్న హామీ ఇచ్చారు. 2014-2019 సమమంలో 3 నెలలకొకసారి పశు వులకు ఇచ్చే వ్యాక్సిన్ ను, ప్రతి నెల గ్రామాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలు, దాణా అందచేత వైసీపీ హయాంలో నిలిపివేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినాక మళ్లీ ఈ సదుపాయాలను పాడి రైతులకు అందచేస్తూ పాడిపరిశ్రమ అభివృద్ధిని గాడిన పెడుతున్నామని మంత్రి అచ్చెన్న తెలిపారు. ప్రతి కుటుంబం పశుపోషణను ప్రోత్సహించాలని దాని వలన ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

## సంపాదకీయం

# దారితప్పుతున్న ఆత్మగౌరవ ఉద్యమం

భారతదేశంలో మొట్టమొదట విప్లవాత్మక సంస్కరణలకు బీజంవేసిన వ్యక్తి పెరియార్ ఇవి రామస్వామి. ఆయన గొప్ప రాజకీయవేత్త, ఆత్మగౌరవ ఉద్యమం వ్యవస్థాపకులు. ఈ ఏడాదికి పెరియార్ ప్రారంభించిన ఆత్మగౌరవ ఉద్యమానికి వందేళ్లవుతుంది. ఆ విప్లవ నాయకుని గురించి మాట్లాడుకోవాలంటే ఆధిపత్యం, అణచివేత, ఛాందస భావాలపై ఆత్మగౌరవ రణభేరి గురించే. ఈ ఉద్యమం తమిళనాడు ప్రజల సామాజిక, రాజకీయ, సాంస్కృతిక జీవనంలో పెను మార్పులకు సృష్టించింది. దక్షిణ భారతదేశంలో ద్రావిడ ఉద్యమానికి ఆజ్యం పోసింది. వెనుకబడిన వర్గాలలో చైతన్యాన్ని రగిలించింది. ఈ సందర్భంగా వందేళ్ళ ఆత్మగౌరవ ఉద్యమ ప్రస్థానాన్ని సింహావలోకనం చేసుకోవాల్సిన సమయమిది. తమిళనాడులో 1925లో ఇవి రామస్వామి ఆత్మగౌరవ ఉద్యమం ప్రారంభించారు. వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న కులవ్యవస్థ, బ్రాహ్మణ ఆధిపత్యం, సామాజిక అసమానతలపై సవాల్ విసిరారు. అనేక రూపాల్లో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షను అంతమొందించడానికి కృషిచేశారు. పూజారులు లేకుండా ఆత్మగౌరవ వివాహాలు జరుపుతూ చట్టపరమైన గుర్తింపు ఇచ్చారు. భారతదేశంలో మొదటిసారిగా చట్టబద్ధంగా గుర్తించబడిన వివాహాలు ఇవే. అట్టడుగు వర్గాలకు కులాల మధ్య సమానత్వం, గౌరవాన్ని ప్రోత్సహించారు. హేతుబద్ధమైన ఆలోచనను ప్రోత్సహిస్తూ, గుడ్డి ఆచారాలను వ్యతిరేకిస్తూ శాస్త్రీయ దృక్పథానికి పెద్దపీట వేశారు. ఆయన సంస్కరణవాద, తార్కిక ఆలోచనలను వ్యాప్తి చేయడానికి 'కుడి అరసు' అనే తమిళ వారపత్రికను ప్రచురించారు. పెరియార్ సమానత్వాన్ని ప్రబోధించి, సామాజిక అసమానతలపై పోరాడిన జ్యోతిరావు పూలే, బిఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో గాఢంగా ప్రభావితమయ్యాడు. 1919 నుండి 1925 వరకు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. తదనంతర కాలంలో కాంగ్రెస్ పెద్దలతో విభేదించి దేశ స్వాతంత్ర్యం కన్నా సాంఘిక సమానత్వమే ముఖ్యమని పోరాడారు. కేరళలో 1924–, 25లో అంటరానితనానికి వ్యతిరేకంగా, ఆలయ ప్రవేశ హక్కుల కోసం జరిగిన వైకోమ్ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఆయన సామాజిక విప్లవపోరాటం తమిళనాడులో పెనుమార్పులను తీసుకువచ్చింది. వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు, విద్య మద్దతు వంటి ప్రగతిశీల సామాజిక విధానాలను పునాదిపడ్డది. ఇప్పటికీ తమిళనాడు ఉద్యమాలు, ప్రభుత్వ విధానాలు దేశరాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయి. ఆయన ఆత్మగౌరవ ఉద్యమ ప్రభావంతో లౌకిక, సమానత్వ భావాలు భారత రాజ్యాంగంలో చేర్చబడ్డాయి. ప్రశ్నించడం, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవడం లాంటి అంశాలను ప్రాథమిక విధులలో అధికరణ 51ఎ(హెచ్)లో పొందుపరిచారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన 42% బిసి రిజర్వేషన్లను తమిళనాడు తరహాలో తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ జరుగుతున్నది. పెరియార్ ఆత్మగౌరవ నినాదంతో ద్రావిడ కజగం అనే రాజకీయ సంస్థను ఏర్పాటు చేశాడు. దీన్నుంచే తమిళనాట రాజకీయ పార్టీలైన డిఎంకె, ఎఐఎడిఎంకె వంటివి పుట్టాయి. నేటికీ ఇవే అక్కడి రాజకీయాలను శాసిస్తూ ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తున్నాయి. పెరియార్ ఆత్మగౌరవ పునాదుల మీదనే దేశంలో అట్టడుగు వర్గాలనుంచి పలు రాజకీయ పార్టీలు, ఉద్యమ సంస్థలు వచ్చాయి. ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో ఆవిర్భవించిన పార్టీలు ఇందుకు నిదర్శనంగా నిలిచాయి. దేశంలో కులచైతన్యం, కులగణన, రాజకీయ డిమాండ్లు, రిజర్వేషన్స్ పెంపుపై చర్చ జరుగుతుంది. మరోవైపు కులాధిపత్య రాజకీయాల్లో వెనకబడిన వర్గాలు, మహిళల అవకాశాలకు దూరమవుతున్నారు. ఛాందస భావాలు, గుడ్డి నమ్మకాలు ప్రబలుతున్నాయి. ప్రశ్నించే వారిపై దాడి జరుగుతుంది. కుల, మతపరమైన అస్తిత్వ రాజకీయాలు మళ్లీ తలెత్తిన సందర్భంలో పెరియార్ ఉద్యమం ప్రబోధించిన భావాలు తిరిగి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇటీవల ఇంగ్లాండ్‌లోని ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో సెయింట్ ఆంటోనీ కళాశాలలో 'ఆత్మగౌరవ ఉద్యమం, దాని వారసత్వం' పై సదస్సు జరిగింది. పెరియార్ ఇవి రామస్వామి స్థాపించిన ఆత్మగౌరవ ఉద్యమం వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించారు. భారతదేశంలో ఇలాంటి ఆత్మాభిమాన ఉద్యమం గురించి చర్చ జరగకపోవడం గమనార్హం. నేటికీ మెజారిటీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలు అగ్రకుల రాజకీయ పార్టీల నీడలోనే బ్రతుకుతున్నారు. తమ విముక్తికి సంబంధం లేని పరధర్మంలో జీవిస్తున్నారు. ఇదెలా ఆత్మగౌరవమవుతుంది?. మనువాద భావజాలంపై ప్రతిఘటనే పెరియార్ ఉద్యమం . ఇదీ నిచ్చినమెట్ల కులవ్యవస్థ, అస్పృశ్యత, అంటరానితనం, మహిళల అణిచివేత వంటి వాటిపై ధిక్కార స్వరమే. ఇప్పటికీ వీటి ఛాయలు సమాజంలో పరోక్షంగా కొనసాగుతున్నాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే నేడు స్వధర్మాన్ని తెలుసుకొని రాజ్యాంగ ఆయుధాలతో స్వరాజ్యాన్ని నిర్మించుకోవాలి. అప్పుడే మెజారిటీ వర్గాలైన బిసి, ఎస్‌సి, ఎస్‌టిల సామాజిక ఆర్థిక, రాజకీయ సాధికారత సాధ్యమవుతుంది. పెరియార్ స్పష్టంగా బ్రాహ్మణ ఆధిపత్యాన్ని మాత్రమే వ్యతిరేకించి అట్టడుగు వర్గాల విముక్తికి కృషి చేశాడు. సామాజిక, సాంస్కృతిక, వైజ్ఞానిక చైతన్యంతో రాజ్యాధికారం కోసం పోరాటం చేశాడు. బహుజన రాజ్యాధికారాన్ని రుచి చూపించిన కాన్సీరాం సైతం పెరియార్‌ను ఉత్తర భారతదేశంలో పరిచయం చేసి ఆత్మగౌరవాన్ని ప్రబోధించాడు. ఇది పెరియార్ అనుచరులు అర్థం చేసుకోకపోవడం బాధాకరం. కావున ఇప్పటికైనా ఆ చీకటి పొరల నుంచి విద్యావంతులు బయటకు రావాలి. అప్పుడే పెరియార్ వందేళ్ళ ఆత్మగౌరవ పోరాటాన్ని అర్థం చేసుకున్నట్టు.

# తెలుగు చిత్ర సీమ రారాజులు






తెలుగు చిత్రసీమను దశాబ్దాల పాటు నిరాటంకంగా ఏలిన రాజులు ఇద్దరు. ఒకరు విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రాముడు, మరొకరు నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు. చిత్ర సీమలో నటులుగా పోటీ పడినా, జీవితంలో సోదర భావంతో మెలిగిన ఇరువురూ తెలుగు ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించారు. డాక్టర్ నందమూరి తారక రామారావు, డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు... ఇద్దరూ ఇద్దరే. తెలుగు చిత్రరంగానికి రెండు కళ్లు. తెలుగు చిత్ర పరిశ్రమలో హీరోలకు కొరతగా ఉన్న రోజుల్లో ప్రవేశించి, తమ ప్రతిభతో అత్యున్నత స్థాయికి చేరుకుని తెలుగు జాతి గర్వించదగ్గ చిత్రాలను ఇద్దరూ అందించారు. దశాబ్దాల తరబడి తెలుగు చిత్ర పరిశ్రమకు వీరిద్దరూ రథచక్రాలుగా నిలిచారు. తెలుగు చిత్రరథాన్ని తెలుగు గడ్డకు తరలించడానికి ఎంతో కృషి చేశారు. అంతేకాదు వీళ్లిద్దరూ తెలుగు చిత్ర పరిశ్రమకు క్రమశిక్షణ నేర్పారు. ఆరోగ్య విషయాలతో సహా అన్నింటా క్రమశిక్షణతో మెలిగారు. తెలుగు చిత్ర పరిశ్రమకు గుర్తింపు, గౌరవం, హోదా, డబ్బు తెచ్చిపెట్టిన ఘనత వీరిద్దరిదే. 'స్టార్‌డమ్' అనే మాట ఈ మహానటుల కాలంలోనే తెలుగునాట ప్రవేశించింది. అయితే ఆ అగ్ర శ్రేణి కథా నాయకుల మధ్య కొన్ని పోలికలున్నాయి. ఇద్దరిలో కొన్ని సారూప్యాలు, మరికొన్ని వైరుధ్యాలు కూడా ఉన్నాయి. ఇద్దరూ హీరోలు కాకముందు స్టేజీ మీద స్త్రీ పాత్రలు పోషించారు. అక్కినేని 'హరిశ్చంద్ర'లో చంద్రమతి వేషం వేస్తే... 1940లో కాలేజిలో ఇంటర్ చదివే రోజుల్లో 'రాచమల్లు దౌత్యం' నాటకంలో నందమూరి నాగమ్మ వేషం వేశారు. 1932లో మాట నేర్చి, టాకీ చిత్రానికి శ్రీకారం చుట్టిన తెలుగు సినిమా తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో నాగేశ్వరరావు చిత్రరంగం లోకి ప్రవేశించారు. ఆయన వచ్చిన ఏడేళ్ల అనంతరం రామారావు సినీ రంగ ప్రవేశం చేశారు. అక్కినేని నాగేశ్వరరావు మొదటి చిత్రం 'ధర్మపత్ని'. ఎన్టీఆర్ తొలి సినిమా 'మనదేశం'. వీరు మొదటి చిత్రాల్లో గుర్తింపు పొందని పాత్రల్లో నటించారు. అంతేకాదు ఆ తర్వాత కొన్నేళ్లకు ఆరు నెలల తేడాతో హైదరాబాద్‌లో స్టూడియోలు నిర్మించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. అక్కినేని అన్నపూర్ణ స్టూడియోస్ ఏర్పాటు చేస్తే.. ఎన్టీఆర్ రామకృష్ణ హార్టికల్చరల్ సినీ స్టూడియోస్ స్థాపించారు. తెలుగు వెండి తెర స్వర్ణ యుగం తొలి దశాబ్ద కాలంలో విడుదలైన చిత్రాల సంఖ్యలో సగభాగం ఈ మహానటులు నటించిన చిత్రాలే ఉండటం గమనార్హం. మకుటం లేని మహారాజుల్లా అగ్ర నటులుగా కొనసాగిన వీరిద్దరూ ఎలాంటి భేషజాలకు పోకుండా పౌరాణిక, జానపద, చారిత్రక, సాంఘిక చిత్రాలు 14 సినిమాల్లో కలిసి నటించారు. ప్రపంచ సినీ చరిత్రలో ఏ ఇద్దరు అగ్రనటులు ఇన్ని సినిమాల్లో ఇన్ని బానర్స్‌లో కలిసి నటించలేదు. ఇది ఒక రికార్డు.

1950లో 'పల్లెటూరి పిల్ల'తో ప్రారంభించి, ఆ తరువాత సంసారం (1950), పరివర్తన (1954), మిస్సమ్మ (1955), తెనాలి రామకృష్ణ (1956), చరణదాసి (1956), మాయాబజార్ (1957), భూకైలాస్ (1958), రేచుక్క (అక్కినేని గెస్ట్.. 1954), గుండమ్మ కథ (1962), శ్రీకృష్ణార్జున యుద్ధం (1963), చాణక్య–చంద్రగుప్త (1977), రామకృష్ణులు (1978), చివరగా సత్యం–శివం (1981) చిత్రాల్లో వీళ్లిద్దరు కలిసి నటించారు. శ్రీకృష్ణార్జున యుద్ధం చిత్రం తరువాత దాదాపు 14 ఏళ్లపాటు ఈ అగ్రనటులిద్దరి మధ్య మాటలే లేక పోవడం గమనార్హం. మళ్లీ 1977లో విడుదలైన 'చాణక్య – చంద్రగుప్త' చిత్రంతో ఈ ఇద్దరు అగ్రనటులు కలిసి నటించారు. ఈ చిత్రాన్ని రామారావు ఆయన సొంత నిర్మాణ సంస్థ రామకృష్ణ సినీ స్టూడియోస్ బ్యానర్‌లో స్వయంగా నిర్మించి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ చంద్రగుప్తుడుగా నటిస్తే.. అక్కినేని చాణక్యుడిగా నటించారు. తమిళ అగ్ర నటుడు శివాజీ గణేషన్ ఈ చిత్రంలో అలెగ్జాండర్ పాత్రలో నటించారు. చాణక్య చంద్రగుప్త తరువాత తన రెగ్యులర్ ప్రొడ్యూసర్ వి.బి.రాజేంద్ర ప్రసాద్‌తో కలిసి నాగేశ్వరరావు నిర్మించిన రామకృష్ణులు చిత్రంలో కలిసి నటించారు. ఎన్టీఆర్ పెద్ద అల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వర రావు నిర్మాణంలో కే.రాఘవేంద్ర రావు దర్శకత్వంలో వచ్చిన సత్యం – శివం వీరిద్దరి కలయికలో వచ్చిన చివరి చిత్రం. తెలుగు చిత్ర పరిశ్రమను విస్తృతం చేయాలనే లక్ష్యంతో, ధ్యేయంతో కృషి చేసిన అక్కినేని, నందమూరి సేవలను ప్రేక్షకులే కాదు కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. 1968 జనవరి 26న ఇద్దరినీ ఒకేసారి పద్మశ్రీ బిరుదుతో సత్కరించి, గౌరవించడం విశేషం. 1964లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నంది అవార్డులు ఈ ఇద్దరు అగ్ర నటులు నటించిన చిత్రాలకు దక్కడం విశేషం. ఈ అగ్ర నటులు ఇద్దరూ హిందీ సినిమాల్లో నటించారు. అక్కినేని 'సువర్ణ సుందరి' హిందీ రీమేక్‌లో నటిస్తే...ఎన్టీఆర్ 'చండీరాణి', 'నయా ఆద్మీ' సినిమాల్లో నటించారు. వీళ్లిద్దరు తమిళంలో కూడా తమ సత్తా చాటారు. ఏఎన్నార్, ఎన్టీఆర్ ఇద్దరూ కృష్ణా జిల్లా నుంచి వచ్చినవారే. అక్కినేనిది గుడివాడ తాలూకా వెంకట రాఘవపురం, రామారావుది నిమ్మకూరు. వీరిద్దరూ సినీ పరిశ్రమకు నట వారసులను అందించారు. ఈ రెండు కుటుంబాలకు చెందిన మూడో తరం నట వారసులు కూడా సినిమాల్లో తమదైన ప్రత్యేకతతో రాణిస్తుండటం విశేషం.ఎన్టీఆర్ తన అర్థాంగి జ్ఞాపకార్థం బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించారు. అక్కినేని తన జీవిత భాగస్వామి పేరిట అన్నపూర్ణ స్టూడియో కట్టించారు. ఈ అగ్ర నటుల భార్యలు వీరిద్దరి కంటే ముందు కన్ను మూసారు. అక్కినేని కంటే ఏడాదిన్నర పెద్ద అయిన ఎన్టీఆర్ సినిమాల్లో రావడానికి పెద్దగా కష్టపడలేదు. వెయ్యి నూట పదహార్ల అడ్వాన్సుతో బి.ఏ.సుబ్బారావు సినిమాలో రామారావు హీరోగా బుక్ అయ్యారు. పాత్రల ఎంపికలో అక్కినేని ఆచితూచి అడుగులు వేస్తే..ఎన్టీఆర్ మాత్రం హీరోయిజం వున్న సినిమాలతో పాటు ప్రతి నాయక పాత్రలు తాగుబోతు, దివ్యాంగుల పాత్రలు వేయడానికి వెనకడుగు వేయలేదు. తన తన నట జీవితంలో ఏఎన్నార్ ఎపుడు కృష్ణుడి పాత్రని వేయలేదు. కానీ సిపాయి చిన్నయ్య చిత్రంలో ఓ పాటలో కృష్ణుడిగా కాసేపు అలా కనిపించారు. రాజకీయాల్లోకి ప్రవేశించి పార్టీ పెట్టాలనుకున్నప్పుడు అక్కినేనితో సంప్రదించి, ఆయనని కూడా రాజకీయాల్లోకి ఆహ్వానించారు రామారావు. తన ఆరోగ్య కారణాల వల్ల రాలేనని చెప్పి, తన అభినందనలు తెలియ జేసారు నాగేశ్వరరావు. ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎన్టీఆర్ పదవులు ఆఫర్ చేసినా...మన స్నేహం ముఖ్యమ్మెంది. ఈ పదవులు ఎందుకు బ్రదర్ అని చెప్పి సున్నితంగా తిరస్కరించారు అక్కినేని. ఇంతటి అనుబంధం కలిగిన వీరిద్దరి మధ్య అన్నపూర్ణ స్టూడియోస్‌కి సంబంధించిన ఏడెకరాల స్థలం విషయంలో మళ్లీ మనస్పర్థలు ఏర్పడి దాదాపు ఏడేళ్లు దూరమయ్యారు. అలా దూరం కావడానికీ, తిరిగి తామిద్దరం దగ్గర కావడానికీ కూడా రామారావే కారణమని అక్కినేని చెప్పేవారు. తెలుగు సినిమాకి స్టార్‌డమ్ నేర్పిన ఈ మహానటు లిద్దరూ తమ మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పటికీ ఏనాడూ బహిరంగంగా ఒకరినొకరు నిందించు కోలేదు. చివరగా వీరిద్దరు ఒకే నెల (జనవరి)లో కన్నుమూసారు.

# నేపాల్ నిరసనలు ఓ వార్నింగ్ బెల్!



ఇటీవల నేపాల్‌లో చెలరేగిన ఉద్రిక్తతలు ప్రజాస్వామ్య దేశాలకు ఒక వార్నింగ్ బెల్. శ్రీలంక, బంగ్లాదేశ్ తర్వాత ఇప్పుడు నేపాల్ అదే దారిలో పయనిస్తోంది. ప్రజాస్వామ్యం పేరు మీద ప్రజలకు న్యాయమైన, సమానతతో కూడిన జీవితాలను అందించలేనప్పుడు ఒక్కసారి పరిస్థితులు ఎంత దారుణంగా మారిపోతాయో.. ఈ దేశాల సంఘటనలు రుజువు చేస్తున్నాయి. చరిత్ర నుండి ప్రభుత్వాలు పాఠాలు నేర్చుకోవడం మరిచిపోతాయి. సాధారణ ప్రజల బలాలను తక్కువ అంచనా వేస్తాయి. తమకున్న పోలీసు, మిలిటరీ శక్తితో ఎలాంటి ఉద్యమాలనైనా నిరసనలనైనా అణచివేయ గలమని ధీమాతో ఉంటాయి.. అయితే పరిస్థితులు తాము రాసుకున్న సిలబస్‌కి భిన్నంగా కూడా ఉంటాయని, ప్రజలు అసంతృప్తికీ, కోపానికీ గురయ్యేటప్పుడు తమ విలాసవంతమైన భవనాలు ఎలా పేక మేడల్లాగా కూలిపోతాయో.. ఈరోజు నేపాల్ సంఘటనలు మరోసారి రుజువు చేస్తున్నాయి. నేపాల్ ఉద్రిక్తతలకు ప్రత్యక్ష కారణం సోషల్ మీడియా నిషేధం అని తెలుస్తుంది. సోషల్ మీడియా అనేది నేడు వినోదం పాత్ర నుండి బయటకు వచ్చి ప్రజలకు ఉపాధిని అందించే ఒక సాధనంగా కూడా మారింది. దాంతో పాటు ఏ దేశ పౌరుడికైనా తమ అభిప్రాయాలను వ్యక్తపరచుకోవడానికి ఒక స్పేస్ అందించింది. ఇంతకుముందు లేని ఒక కొత్త రకమైన వర్చువల్ ప్రపంచాన్ని సృష్టించింది. సోషల్ మీడియాను నిషేధించడం అంటే మనిషికి బతకడానికి వర్చువల్ నేల లేకుండా చేయడమే. ప్రాథమిక హక్కుల్నీ, మాట్లాడే హక్కునీ, జీవించే హక్కునీ, అవతలి ప్రపంచంతో కమ్యూనికేట్ చేయగలిగే హక్కునీ పూర్తిగా తెంచెయ్యడమే. ఏ దేశంలో అయినా సరే ఈ రకమైన చర్య చాలా విపత్కర పరిణామాలను తీసుకురావడం సర్వసాధారణం. దాంతో పాటు ఇప్పటికే నేపాల్ 20 శాతం నిరుద్యోగంతో సతమతమవుతోంది. యువత నేపాల్‌ని విడిచి ఇతర దేశాలకు ఉపాధి కోసం వెళ్లాల్సి వస్తోంది. రాజరిక వ్యవస్థ అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి పునాది వేసి, తర్వాత రాజ్యాంగం రాసుకుని ఒక న్యాయమైన జీవితాన్ని ప్రజలకు అందించాలని అనుకున్నారు. తర్వాత వచ్చిన రాజకీయ నాయకులు, మంత్రులు రాసుకున్న రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి ప్రజలకు న్యాయమైన జీవితాన్ని అందించకుండా విలాస వంతమైన జీవితాల్లో మునిగి పోవడం అక్కడి ప్రజలు చూస్తు న్నారు. కమ్యూనిస్టు, మావోయిస్టు సిద్ధాంతాలను అలవర్చుకున్న నాయకుల మీద కూడా ప్రజలకు విశ్వాసం లేదని తెలుస్తోంది. మనదేశంలో బడా కార్పొరేట్లు తమ పిల్లల వివాహాలను ఎంత పటాటోపంతో విలాసవంతంగా నిర్వహించారో గతంలో చూశాం. అక్కడ మంత్రులూ, నాయకు లూ, వారి కుటుంబాలూ ఇదే విలాసాలతో జీవించడం, అవి సోషల్ మీడియాలో కనిపించడం అక్కడ ప్రజలను మండి స్తూనే ఉంది. ఏ దేశాల్లో అయినా సరే ఒక ప్రత్యేక వర్గం విపరీతమైన విలాసాలు అనుభవిస్తూ, మరో మెజారిటీ వర్గం ఎల్లప్పుడూ కష్టాల కడలిలో పయనిస్తున్నప్పుడు ఆ దేశాల్లో అసంతృప్తి ఒక్కోసారి ఇలానే లావాలా పొంగుతుంది. నేపాల్ చరిత్రను చూస్తే కమ్యూనిస్టు మావోయిస్టు భావ జాలం కూడా ఈ నాయకులలో మిళితమై ఉంది. మరి అలాంటప్పుడు నాయకుల జీవనశైలి నిజంగానే బూర్జువా పంథాలో పడిందా అనేది ఇంకా అధ్యయనం చేయాల్సి ఉంది.

అయితే ఈ ఉద్రిక్తతలు నేపాల్‌లో ఒక మంచి మార్పుకు దారి తీస్తాయని ఆశ పడలేం. సుప్రీంకోర్టు మాజీ న్యాయాధీశురాలు సుశీల కర్కీ తాత్కాలికంగా దేశ ప్రధానిగా ఎన్ను కోవడం జరిగినప్పటికీ కూడా ఇంకా ఎంతో మార్పు జరగాల్సిన అవసరం ఉంది. జెన్ జెడ్ యువత ఆరంభించిన ఈ ఉద్రిక్తతల వెనుక సరైన నాయకత్వం, ప్రణాళిక లేదు. కేవలం రాజకీయ నాయకుల మీద కోపంతో చేసే విప్లవాలు శాశ్వతంగా విజయవంతం కావు. ఆఫీసులను ధ్వంసం చేయడం, పార్లమెంటుకి, సుప్రీంకోర్టుకీ నిప్పు పెట్టడం, అవసరమైన కాగితాలను తగలబెట్టడం ఇదంతా కూడా నేపాల్‌కు భవిష్యత్తులో మరో మంచి జీవితం లభిస్తుందని ఆశ కనుచూపు మేరలో కనిపించడం లేదు. అనుభవం, రాజకీయ చైతన్యం, ప్రగతిశీల భావాల ప్రభావం లేని యువత ఆరంభించిన ఈ ఉద్యమం ఒక ప్రత్యేక ప్రణాళిక ఉన్న ఉద్యమం కాదు. వ్యవస్థ మీద ఆవేశంతో మాత్రమే కొనసాగిన ఉద్యమం చాలా వేగంగానే చల్లారిపోతుంది. నేపాల్ ప్రజలకు ఇప్పుడు కొత్త రకం సమస్యలు కూడా ఉన్నాయి. ఇదే అదనుగా సైన్యం నేపాల్‌ని తన ఆధీనంలోకి తీసుకునే పరిస్థితి రాకుండా జాగ్రత్త పడాలి. అలా కాకపోతే మయన్మార్ లాంటి పరిస్థితి నేపాల్‌కి పడుతుంది. అలానే రాజరిక వ్యవస్థ నిశ్శబ్దంగా చాప కింద నీరులాగా రాకుండా జాగ్రత్త పడాలి. అలానే కనీసం తాము రాసుకున్న రాజ్యాంగానికి కట్టుబడి పరిపాలన చేయగలిగే ప్రభుత్వాల అవసరం వీరికి ఉంది. ఉద్యమాలు హింసాత్మకంగా మారినంత మాత్రాన ఫలితాలు ప్రజా సమూహాలకు దొరికే పరిస్థితిలో ఉండకపోవచ్చు. పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మాణం ఒకే రకంగా ఉన్నప్పుడు అందులో మనుషులు అటు ఇటు మారతారు. మరలా అలాంటి నాయకుల చేతుల్లోకి నేపాల్ వెళ్లిపోయే రిస్క్ లేకపోలేదు. ప్రస్తుతం ఇలాటి జెన్ జెడ్‌లో కావాల్సింది ఆవేశం కాదు చైతన్యం. పౌరులు సరైన చైతన్యాన్ని అందుకొని తమ వర్గానికి ఏమి కావాలో స్పష్టంగా ప్రశ్నించగలిగే స్థాయికి వెళ్లేటప్పుడు వ్యవస్థలను కదిలించగలరు. అది దీర్ఘకాల ప్రణాళిక ద్వారా చేయాల్సిన పని. రెండు మూడు రోజుల్లో చేసే పనులు కావు ఇవి. కాబట్టి నేపాల్‌కి సరైన, న్యాయమైన జీవితం ఆయా ప్రజలకు కావాలీ అంటే ఈ రకమైన విధ్వంసం అలాంటి ప్రభుత్వాలను అందిస్తుందని ఆశ కనిపించడం లేదు.

# కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్చార్జ్ నారపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి నెల్లూరులో ఇందిరాభవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు,

**సెప్టెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** ఈ సందర్భంగా పెరమన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై, కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పద్ధతిలోకి మార్చడంపై,దేశం లో ఓట్ల చోరీపై మాట్లాడారు నెల్లూరు జిల్లా పెరమన వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన కుటుంబాలని పరామర్శించడం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదం లో చావులను ప్రభుత్వ హత్యలు గానే చూస్తాం. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చెల్లించి చేతులు దులుపుకుంది. మృతుల కుటుంబాలకు కనీసం 30 లక్షల రూపాయలు చెల్లించాలి,ఇసుక కాంట్రాక్ట్ కూడా బాధిత కుటుంబాలకు డబ్బులు చెల్లించాలి.

**ఓట్లు చోరీ చేస్తున్నారు**

కర్ణాటక లో ఒక సాఫ్ట్వేర్ ఉపయోగించడం ద్వారా ఓట్లు డిలీట్ చేశారు,దీనికి సంబంధించి 18 సార్లు ఎలక్షన్ కమిషన్ కు తెలియచేసినా, కి చెప్పినా ఎటువంటి చలనం లేదు. కాంగ్రెస్ మెజార్టీ ఉన్న బూతులలో సాఫ్ట్వేర్ ద్వారా ఓట్లు డిలీట్ చేస్తున్నారు. స్పష్టమైన ఆధారాలతో ఓట్లు డిలీట్ చేయడానికి సంబంధించి వివరాలు అందించినా పట్టించుకోవడం లేదు .ఎలక్షన్ కమిషన్ ను ఎన్నుకునేందుకు అన్ని పార్టీలతో కలిసి కమిటీ వుండాలి అనే సుప్రీం కోర్టు తీర్పును కూడా ఈ బీజేపీ తుంగలో తొక్కింది, దేశ వ్యాప్తంగా తొందర్లో ఓట్లు చోరీ గురించి ఓ కార్యక్రమం జరుగుతుంది,ఈ కార్యక్రమం ద్వారా సంతకాల సేకరణ చేస్తాం.

**మెడికల్ కాలేజీలో సీట్లు మొత్తం ఉచితంగా అర్హత కలిగిన విద్యార్థులకు అందివ్వాలి**



**ఫీజులు చెల్లించే విధంగా జగన్ తీసుకొచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలి**

**కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ను విధానం లోకి తీసుకురావడం రద్దు చేసుకోవాలి**

మెడికల్ కాలేజీలు తాకట్టు పెట్టిన చరిత్ర నారా చంద్రబాబు నాయుడుది. 2023 జగన్ అధికారం లో ఉన్నప్పుడు అంతకు ముందర రాజశేఖర్ రెడ్డి మొదలు పెట్టిన మెడికల్ కాలేజీలు ను పట్టించుకోలేదు, పేద విద్యార్థులు ప్రయోజనాలు మరిచి 2023,24 లో జగన్ అధికారం లో ఉన్నప్పుడు ఏలూరు, మచిలీపట్నం, రాజమండ్రి తదితర మెడికల్ కాలేజీలు లో లక్ష నుండి 20 లక్షలు వరకు ఫీజులు నిర్ణయించారు,మెడికల్ కాలేజీలు లో సీట్లు అమ్మేందుకు జగన్ బీజాలు వేశారు. ఇసుక,మద్యం,మట్టి ఇలా అన్నీ జగన్ ప్రభుత్వం లో అమ్మేస్తూ అన్నీ తానే అమ్మాలని చూసే వ్యక్తి,మెడికల్ కాలేజీలు లో సీట్లు అమ్మే జీవో జగన్ తీసుకు వచ్చారు. జగన్మోహన్ రెడ్డి కూడా మెడికల్ కాలేజీలు గురించి మాట్లాడే అర్హత లేదు,కూటమి ప్రభుత్వం కేంద్రం అధికారం లో ఉన్న ప్రభుత్వం తో కలిసి పని చేస్తుంది,అలాంటిది కేంద్ర ప్రభుత్వం నుండి 8 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేస్తే ఆంధ్ర ప్రదేశ్ లో మెడికల్ కాలేజీలు పూర్తి అవుతాయి.కాంగ్రెస్ తరపున ఆంధ్ర ప్రదేశ్ లో మెడికల్ కాలేజీలు ప్రైవేటు వారికి అప్పచెప్పకుండా ప్రభుత్వమే నిర్వహించాలి అని డిమాండ్ చేస్తున్నాం.

# ఎస్సీ ఎస్టీ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీల కులాల వరకు అత్యంత ప్రాతినిధ్యం ఇస్తూ కొన్ని ప్రత్యేక నిధులు వారి కాలనీలో వారి సంక్షేమ. అభివృద్ధి కోసం ప్రాతినిధ్యం ఇస్తూ జీవోలు నిధులు విడుదల చేస్తూ ఎస్సీ ఎస్టీలకు ఎటువంటి సమస్యలైనా ప్రత్యేక చొరవ తీసుకొని సమస్యని పరిష్కారం దిశలో నడిపించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికీ ఆదేశాలు జారీ చేస్తూ ఉంటాయి అయితే అనంతపురం జిల్లా పామిడి మండలం రామగిరి ఎగువ తండా గ్రామంలో దాదాపుగా42 గిరిజన రైతులగాను 106 ఎకరములు భూములకు పోయి వ్యవసాయం చేయుటకు రామగిరి గ్రామ రెవెన్యూ రికార్డు ప్రకారం రాస్తా ఉన్నప్పటికీ కొంతమంది అగ్రకుల భూస్వాములు దౌర్జన్యంతో ఆక్రమించి నప్పటికీ గిరిజన రైతులకు ఆ రస్తాయందు రానివ్వకుండా రస్తాను అక్రమ దౌర్జన్యాలతో గిరిజన రైతులు పొలాలన్నీ బీడులుగా మారుస్తూ గిరిజన రైతు వ్యవసాయ ఉపాధితో పాటు జీవనోపాధి కోల్పోతున్న పరిస్థితి అందరికి తెలిసిన విషయమే ఈ విషయంపై జిల్లా గౌరవ కలెక్టర్ ఆర్డిఓ తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ గత తొమ్మిది మాసాలుగా తిరుగుతున్నప్పటికీ మరియు భారత రాష్ట్ర కమిషన్లు గిరిజన రైతులకు న్యాయం చేయగలరని నోటీసులు ఇచ్చినప్పటికీ రైతులు పురుగు మందుల డబ్బాలతో నిరసనలు తెలిపినప్పటికీ పలు పత్రికల్లో ప్రచూరి అయినప్పటికీ పామిడి తాహసిల్దార్ ప్రస్తుతం వరకు రస్తాని చూపించి గిరిజన రైతులకు ఆదుకున్న పాపాన పోలేదు అధికారులను లక్ష్యంతోనే గిరిజన రైతులు జీవనోపాధితోపాటు వ్యవసాయ ఉపాధి అధికారులు నిర్లక్ష్యంతోనే కోల్పోతున్నారు ఈ విషయాన్ని వెంటనే జిల్లా అధికారులు గుర్తించి గిరిజన రైతులకు రస్తా కల్పించి వారి వ్యవసాయ ఉపాధి నీ కోల్పోకుండా చూసి వారిని ఆదుకోవాలని గుంతకల్ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు సాకే గోవిందు డిమాండ్ చేశారు...



# సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యా రంగం నిర్వీర్యం

**-ఉద్యోగులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిన "కూటమి".**
**-యుటిఎఫ్ రణభేరి జాతాకు పూలతో స్వాగతం.**
**-రణభేరి జాతాలో యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ విమర్శ.**



**బద్వేల్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్ ప్రసాద్ విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ చేపట్టిన రణభేరి రాష్ట్ర వ్యాప్త ప్రచార జాతా శు క్రవారం ఉదయం బద్వేల్ కు చేరుకుంది. జాతాకు యుటిఎఫ్ నాయకులతో పాటు డివైఎఫ్ఐ, సిఐటియు, ఐద్వా తదితర ప్రజాసంఘాల నాయకులు సాదర స్వాగతం పలుకుతూ జాతా పై పూల వర్షం కురిపించారు. అనంతరం బద్వేలు పట్టణ శివారులో ఉన్న భాకరాపేట వద్ద నుండి పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తూ బద్వేలు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చేరుకుని, అక్కడ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణే తమ ధ్యేయమని, పేద, బడుగు, బలహీన వర్గాల వారికి నాణ్యమైన విద్యను అందజేస్తామని ప్రగాల్భాలు పలికి ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నదని విమర్శించారు. ప్రపంచ బ్యాంకు, సాల్ట్ పథకం ఒప్పందం మేరకు సంస్కరణల పేరుతో ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రణాళికాబద్ధంగా ఉపాధ్యాయులను నిరంతరం బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములు చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందకుండా చేస్తున్నారన్నారు. పాఠశాలల విలీనం పేరుతో వేలాది పాఠశాలను మూసివేసిన ప్రభుత్వం, వేలాది పాఠశాలలను ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మార్చివేసిందని ఆరోపించారు. ప్రతి ఏటా డీఎస్సీని నిర్వహిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఉన్న బడులను మూసివేస్తుంటే ఉపాధ్యాయుల నియమకాలు ఎలా చేపడతారని వారు ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని హామీలు గుప్పించిన కూటమి ప్రభుత్వం కనీసం ఉద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి రెండేళ్లు అవుతున్నా పిఆర్సీ అమలుకు కనీస చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన 12వ పిఆర్సీ కమిషన్ చైర్మన్ డాక్టర్. మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాది దాటినా నూతన చైర్మన్ ను నియమించకపోవడం దుర్మార్గమన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె. సురేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు బి. లక్ష్మీరాజా, జయచంద్రా రెడ్డి లు మాట్లాడుతూ అధికారంలోకొచ్చిన ఆరు నెలల్లోగా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలన్నింటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలను మాత్రమే చెల్లించిందని, చెల్లించాల్సిన మరో 30 వేల కోట్ల రూపాయల చెల్లింపులపై స్పష్టమైన వైఖరి లేదన్నారు. గత ప్రభుత్వంలో చెల్లింపులకు నోచుకోని డి.ఎ లపై ప్రతిపక్ష హోదాలో మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు నేడు నాలుగు డి.ఎ లు చెల్లించకపోవడం వెనుక ఆంతర్యం ఏంటన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక వైఖరి, అధికారంలో ఉన్నప్పుడు మరోవైఖరి ఏంటని వారు ప్రశ్నించారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామన్న కూటమి పెద్దల మాటలు నీటి మూటలయ్యాయని ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ గా అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం ఉద్యోగులకు ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించే ఉద్యోగులను విస్మరించడం దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆగ్రహిస్తే ఏమి జరుగుతుందో ప్రభుత్వానికి బాగా తెలుసని వారు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, విద్యా రంగం పట్ల ప్రభుత్వ వైఖరిని విడనాడాలని, ప్రపంచ బ్యాంకు, సాల్ట్ పథకం ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాల నుండి మినహాయించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 25 వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమం చేపట్టి భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఎన్.నాగార్జున రెడ్డి, సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, టి.శివ ప్రసాద్, ఎస్.ఎజాస్ అహమ్మద్, డి.రవీంద్రుడు, మురళీ కృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్బారావు, వీరదాసరి క్రిస్టఫర్, పి.వి.చంద్రశేఖర్, పాలా శ్రీనివాసుల రెడ్డి, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, గోపవరం మండల అధ్యక్షులు పి.తిరుపాల్ రెడ్డి, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎస్.కె.ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తన రక్త గ్రూపును తెలుసుకోవాలి



**గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శుక్రవారం గుంతకల్లు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సిబ్బంది వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు నేషనల్ వాలంటరీ బ్లడ్ డొనేషన్ డే ను పురస్కరించుకొని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మెడికల్ ఆఫీసర్ పవిత్ర ప్రజ్ఞ, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని రక్తం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. విద్యార్థులు రక్తదానం మీద ఉన్నటువంటి అనుమానాలను తొలగించుకోవడం జరిగింది. అనంతరం విద్యార్థులు రక్త గ్రూపుల నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషి యన్లు సత్య,ఉమాదేవి, ప్రభుత్వ ఆసుపత్రి స్టాఫ్ రాజు మరియు కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి,అధ్యాపకులు రాఘవఆనంద్,బి.శివకుమారి, అలియాఫ్ హుస్సేన్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## 14 వార్డులో చెత్త తొలగింపు తో సుందరంగా మారిన రహదారి



**గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే గుమునూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు పట్టణం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆదేశాలు మేరకు గుంతకల్లు పట్టణం లోని 14 వార్డులో శ్రీ పెద్దమ్మతల్లి దేవాలయం మరియు శ్రీ అంబమ్మ దేవాలయం పరిసర ప్రాంతాలు దగ్గర మున్సిపాలిటీ జెసిబి తో చెత్త తొలగించడంతో రహదారి సుందరంగా మారింది. ఈ కార్యక్రమంలో 14వార్డు టిడిపి ఇన్చార్జ్ ఎన్.పద్మావతి,14 వార్డు ప్రధాన కార్యదర్శి జి.ఆర్.చిన్న ఎల్లప్ప,తాటా కుల కృష్ణ, వాల్మీకి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో అవకతవకలు నిర్మూలించాలి

**కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి**



**బద్వేల్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా అవతవకలను నిర్మూలించేందుకు మరియు భారతదేశ రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ ఉద్యమంలో భాగంగా, ఏఐసిసి మరియు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు బద్వేల్ లోని కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎన్.డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో బద్వేల్ లో ఉన్నటువంటి అన్ని మండలాలలో ఈ కార్యక్రమంలో భాగంగా ఒక లక్ష సంతకాలను ఓటర్ వివరాలతో పాటు సేకరించాలని సూచించారు అంతేకాకుండా బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి మనిషికి ఒక ఓటు మాత్రమే ఉండే విధంగా ఎలక్షన్ కమిషన్ నిర్ణయం తీసుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమాన్ని కూడా చేయాలని అక్కడున్న ఓటర్ల వివరాలతో పాటు వాళ్ళ సంతకాలను సేకరించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రెటరీ అచ్యుతరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న రామిరెడ్డి , బద్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లూరు భాష , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నరసింహ, బద్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లురు పెద్ద ఖాజవల్లి, గోపవరం మండల పార్టీ అధ్యక్షుడు సాంబయ్య ,బి. కోడూరు మండల పార్టీ అధ్యక్షుడు గుర్రప్ప , కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలసుబ్బయ్య, బాబు, శేఖర్ రెడ్డి, అస్లాం, నాయబ్ రసూల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎండి షఫీ నాయక్ ను కలసిన

**డిసిసి, బ్యాంక్ చైర్మన్ దేవనాద్ రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డి పల్లె మండలం మార్కెట్ యార్డ్ నందు చైర్మన్ డాక్టర్ ఎస్ .ఎండి షఫీ నాయక్ గారి నీ మర్యాదపూర్వకంగా కలసి దృశ్యాలువతో సన్మానించి పూల బుకే అందచేసినారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో బలహీన వర్గాలకు, పార్టీ నీ నమ్ముకుని, కష్టపడిన వాళ్లకు, పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ పల్లి టిడిపి నాయకులు , సుధీర్ , మస్తాన్ , ఏవి రమణ, ఆ జనార్దన్ రెడ్డి,టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చలో ఆదోని మెడికల్ కాలేజీ కార్యక్రమం

**భారీగా తరలివచ్చిన విద్యార్థులు,**
**మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్**
**చంద్రబాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు**



**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 19** ఆదోని మెడికల్ కాలేజీ పనులు పరిశీలించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆదోని సమన్వయకర్త సాయిప్రసాద్ రెడ్డి గారు, ఎమ్మిగనూరు సమన్వయకర్త బుట్టా రేణుక గారు, పత్తికొండ సమన్వయకర్త కంగాటి శ్రీదేవమ్మ గారు రాష్ట్ర మహిళ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ వి విజయ మనోహరి గారు,రాష్ట్ర యువజన విభాగం వైస్ ప్రెసిడెంట్ బుట్టా ప్రతుల్, కర్నూలు నగర అధ్యక్షుడు అహమ్మద్ అలీఖాన్, కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు శివా రెడ్డి , విద్యార్థి విభాగం అధ్యక్షులు ప్రశాంత్ మరియు వైయస్సార్సీపి పార్టీ ముఖ్య నాయకులు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, భారీగా తరలివచ్చిన యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# క్యాన్సర్ ను ప్రాథమిక దశలో నివారించవచ్చు

**తొట్టిగారిపల్లె వైద్యాధికారి జె. వినయ్ కుమార్**



**బద్వేల్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తిస్తే వైద్యం ద్వారా పూర్తిగా నివారించవచ్చని తొట్టిగారిపల్లె వైద్యాధికారి జె వినయ్ కుమార్ అన్నారు. మండలంలోని కొంగలవీడులో శుక్రవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్ మహిళల ఆరోగ్యం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరాన్ని తెలుగుదేశం నాయకులు శ్రీనివాసులు రెడ్డి, వైద్యాధికారి వినయ్ కుమార్ లు ప్రారంభించారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనారోగ్యాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. అలాగే ఎన్ సి డి 3.0 4. సర్వేలు మొదలు పెట్టడం జరిగిందన్నారు. ఇందులో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ ,స్త్రీలలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ,నోటి క్యాన్సర్లను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్యాన్సర్ వల్ల భయపడవలసిన అవసరం లేదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం ఉందని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేల రూపాయలు నష్టపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చంద్రావతి ,సూపర్వైజర్ వెంకటమ్మ, వైద్య సిబ్బంది వీరి జనార్ధన్ రావు, ప్రభావతి, శుభలేఖ ,లక్ష్మీదేవి, వెంకటసుబ్బమ్మ, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి వైద్యాన్ని పెత్తందారుల పాదాల దగ్గర చేరుస్తున్న కూటమి ప్రభుత్వం





**మదనపల్లె మెడికల్ కళాశాలలో నిరసన వ్యక్తం చేస్తూన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**

**ప్రజల ఆరోగ్యాన్ని వ్యాపారం చేయడం కూటమి ప్రభుత్వ అసలు బూటకం!**

**17 మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం.**

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈరోజు మదనపల్లి మెడికల్ కాలేజీ దగ్గర పెద్ద ఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కూటమి ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాన్ని పెత్తందారుల పాదాల చెంత పెడుతున్నదని నిరసన వ్యక్తం చేస్తూ ప్రజల సొమ్ముతో కట్టిన మెడికల్ కాలేజీలు పేద ప్రజలకు అంకితం చేసి వైద్యాన్ని ఉచితంగా అందించాలని వైద్యం చదువుతున్న విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి. తంబల్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి. మదనపల్లి కన్వీనర్ నిస్సార్ అహ్మద్. మున్సిపల్ చైర్మన్లు. ఎంపీపీలు జడ్పీటీసీలు కౌన్సిలర్లు సర్పంచులు. ఇతర అనుబంధ సంఘాల అధ్యక్షులు అనుబంధ సంఘాల సభ్యులు యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు.

# ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించాలి







**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి**

**వైద్య విద్యను ప్రైవేటీకరణ ఆపాలి**

**ఖాళీగా ఉన్న 3500కు పైగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు**

**రాయచోటి సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కొరకు ఎన్నికలలో విద్యార్థులకు విద్యారంగానికి ఇచ్చిన హామీలు అమలు కోసం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీలో చర్చించి వాటి పరిష్కారం కోసం మార్గం చూపాలని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలలో భాగంగా అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్దా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థుల కష్టాలు తీరుస్తాం విద్యార్థులకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేనుంటానని హామీ ఇచ్చిన నారా లోకేష్ అవి అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిపడ్డారు . సూపర్ హిట్ సుపరిపాలన అంటూ సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం విడుదల చేయక గత అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన 600 కోట్లు కేవలం పేపర్ ప్రకటనకే పరిమితమైంది తప్ప ఏ ఒక విద్యార్థి ఖాతాలో జమ కాలేదని మండిపడ్డారు.వైద్య విద్యను ప్రైవేటీకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పడిందని పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసే పద్ధతులలో పిపిపి విధానం తీసుకువచ్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్షలాగా ప్రైవేట్ పరం చేస్తా ఉందని మండిపడ్డారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3500కు పైగా ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేయాలి యువ గళం పాదయాత్రలో ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు మన ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా రంగంలో నెలకొన్న సమస్యలు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించే వాటి పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చి అనంతరం చలో సీఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ రాయచోటి పట్టణ నాయకులు లోకేష్ సాయి అరిపుల్ల మహమ్మద్ సురేష్ నారాయణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గువ్వలచెరువులో కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రామాపురంమండలం గువ్వలచెరువు లో వైఎస్ఆర్ సిపి కార్యకర్త షేక్ మస్తాన్ తండ్రి హనీఫ్ ఇటీవల మృతి చెందారు. 21 రోజుల (లిల్లా ) కార్యక్రమం సందర్భంగా శుక్రవారంనాడు గువ్వల చెరువులో వారి నివాసానికి శ్రీకాంత్ రెడ్డి వెళ్లి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హనీఫ్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షించారు. మస్తాన్ కుటుంబానికి తోడుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుబ్బయ్య, కో ఆప్షన్ సభ్యులు జిలాన్, డాక్టర్ రమణ, ఓబులేసు,ఫయాజ్, రాజా, బలరాం, మల్లయ్య,బాబు,మాబు,జనార్ధన్ రెడ్డి,శ్రీను,బాషు, జాకీర్,ఆసీఫ్,రమణ తదితరులు పాల్గొన్నారు

## అనురాధ వృద్ధాశ్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్మదిన వేడుకలు



గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి): గుంతకల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజల పాలిట పెన్నిధి, పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలతో ఉద్యమాలకు ఊపిరి పోస్తూ, అనంతపురం జిల్లా అభివృద్ధి చేయాలని సదుద్దేశంతో నిరంతరం పోరాటం చేస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దేవరగుడి జగదీష్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం గుంతకల్లు పట్టణంలోని అనురాగ వృద్ధాశ్రమంలో వృద్ధుల నడుమ కేక్ కట్ చేసి జగదీష్ జన్మదిన వేడుకలను గుంతకల్లు సిపిఐ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు బెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర,ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప,ప్రజానాట్యమండలి,పట్టణ కార్యదర్శి పుల్లయ్య, రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి వెంకట నాయక్, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్, ఏఐఎస్ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి పరహాన్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను కులం పేరుతో దుర్భాషలాడిన వ్యక్తులపై ఎస్సీ కేసు నమోదు చేయాలి...




**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధుపామిడి...** పామిడి పట్టణంలోని మంజూరు టాకీస్ కాలనీలో గల రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆదినారాయణ, ఆయన కుమారుడు హరికృష్ణ ఇద్దరూ వారి ఇంటికి వద్ద గల డ్రైనేజీని పారశుద్ధ కార్మికులు గురువారం శుభ్రపరుస్తూ ఉండగా కులం పేరుతో అన్ పార్లమెంట్ భాషతో నానా దుర్భాషలాడుతూ మావృత్తికి ఆటంకం కల్పిస్తూ కొట్టాడని స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ యుగంధర్ కు ఫిర్యాదు ఫిర్యాదు చేశారు. దళిత సంఘాలు, రాజకీయ పార్టీలు కార్మికులకు మద్దతుగా స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి పెద్ద ఎత్తున ఎద్దులపల్లి రోడ్డు లోనిఅంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకులు సాకే ఓబులేష్, మండ్లరాజు, సుధీర్ మధు విజయ్ తదితర నాయకులు మాట్లాడుతూ స్థానిక పోలీసులు ఆదినారాయణ ఆయన కుమారుడు హరికృష్ణలపై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తోపాటు దాడి కేసు నమోదు చేయాలని లేని యెడల జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు ర్యాలీలు నిరాహార దీక్షలు రాస్తారోకోలు లాంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. వీరి గురించి పామిడి పట్టణంలో ఉన్న ఉద్యోగస్తులను బేల్దార్లను, ఇతరత్రా ఎవరిని అడిగినా మహా దుర్మార్గులుగా, బూతుల మాస్టర్ గా బిరుదులు పొందారని తెలిపారు.

## స్కౌట్ తో క్రమశిక్షణ దేశభక్తి,

**విద్యార్థులలో సేవాభావం పెంపొందించడమే లక్ష్యం**

**ప్రవేశ్ పరీక్ష సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్**




**రామాపురం సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** స్కౌట్ తో విద్యార్థులలో క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించడమే లక్ష్యమని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యామలాదేవి తెలిపారు. శుక్రవారం ఉదయం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నందు ప్రవేశం పొందిన విద్యార్థులకు మూడు నెలల శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా వారికి ప్రవేశ్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను విడుదల చేసిన తర్వాత ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో సేవాభావం నైతిక విలువలు పెంపొందడానికి స్కౌటిజం తోడ్పడుతుందన్నారు. అనంతరం స్కౌట్ మాస్టర్/ గైడ్ కెప్టెన్ మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తమ పాఠశాలలో విద్యార్థులు ప్రవేశ్ పరీక్షకు హాజరయ్యారు అన్నారు. వీరికి మరొక ఆరు నెలల శిక్షణ అనంతరం మార్చిలో ప్రథమ సోపాన్ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్కౌట్ మాస్టర్లు,గైడ్ కెప్టెన్లు,ఉపాధ్యాయులు... పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తి ఆలయ చైర్మన్ గా కొట్టే సాయి ప్రసాద్ ని నియమించడం ప్రతి జనసైనికుడికి గర్వ కారణం

-కొట్టే శ్రీహరి

**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** జనసేన సిద్ధంతాలకు కట్టుబడి జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి బాటలో నడిచిన శ్రీ కాళహస్తి నియోజకవర్గ జనసైనికుడు మా అన్న కొట్టే సాయి ప్రసాద్ కి శ్రీ కాళహస్తి ఆలయ చైర్మన్ పదవి రావడం ఒక జనసైనికుడిగా కొట్టే కుంటుంబ సభ్యుడిగా మాటల్లో చెప్పలేని సంతోషంగా వుంది.శ్రీ కొట్టే సాయి ప్రసాద్ ను జనసేన పార్టీ అధ్యక్షులు, మన ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ఛైర్మన్ కి ప్రతిపాదించడంతో ఇందుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం శ్రీ కొట్టే సాయి ప్రసాద్ పేరును నిన్న ప్రకటించడంతో జనసైనికులు సంబరాలు చేసుకుంటున్నారు. జనసేన పార్టీ బలోపేతం కోసం అంకిత బావంతో నిజాయితీగా తన కుంటుంబాని సైతం పక్కన పెట్టి పనిచేసిన జనసైనికుడు కొట్టే సాయి, కూటమి అభ్యర్థుల విజయంలో కీలక పాత్ర పోషించిన కొట్టే వారి ప్రచార రథలలో కొట్టే ఉదయ్ భాస్కర్,కొట్టే వెంకట్రావు, కొట్టే వెంకట నారయణ, కొట్టే సాయి ప్రసాద్ లది కీలక పాత్ర, అప్పటి అంజు యాదవ్ అకారణంగా దాడి చేసిన ప్రజాస్వామ్య యుతంగా, జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిలిచిన మా అన్న శ్రీ కొట్టే సాయిని శ్రీ పవన్ కళ్యాణ్ గారు గుర్తించి నేడు గౌరవప్రదమైన బాధ్యతలు అప్పగించడం ఇది నిజమైన జనసైనికుడు దక్కిన గౌరవంగా ప్రతి జనసైనికుడు బావిస్తున్నాడు.ఒక సామన్య కార్యకర్తకు అండగా వుండటంలో వాలకు తగిన బాధ్యతలు ఇవ్వడంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరువాతే ఎవరైన అని మరోసారి నిరుపించారు అని జనసేన నాయకులు కొట్టే శ్రీహరి తెలిపారు.



# ఉపాధి హామీ పథకం శ్రామికులకు వేతన బకాయిలు చెల్లించాలి.





200 రోజులు పని కల్పించి వేతనం రూ 600ఇవ్వాలి.

వ్య. కా. సంఘం జిల్లా అధ్యక్షులు జార్జి.

**పోడూరు, సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**ఉపాధిహామీ శ్రామికుల వేతన బకాయిలు వెంటనే విడుదలచేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాతి రెడ్డి జార్జి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు కొత్తపేటలో శుక్రవారం వ్యవసాయ కార్మికసంఘం మండల మహాసభ తరపట్ల పద్మ అధ్యక్షతన జరిగింది. ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సభకు ముఖ్య అతిధిగా జార్జి పాల్గొని మాట్లాడుతూ ఉపాధి కూలీలకు వేతన బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి కార్మికులకు రూ. 600 వేతనం ఇవ్వాలన్నారు. వ్యవసాయ పనులు లేక ఇబ్బందులకు గురవుతున్న కూలీలకు 200 రోజులు పనికల్పించాలని కోరారు. ఈసభలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మూడే మోజేష్ మూడు సంవత్సరాల కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టారు. ఈసభలో సీఐటీయూ జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్, కౌలు రైతు సంఘం మండలకార్యదర్శి బొంతు శ్రీను, కె వి పి ఎస్ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు, సీఐటీయూ నాయకులు బురాబత్తుల వెంకట్రావు లు మాట్లాడారు. ఈసభలో తరపట్ల పద్మను అధ్యక్షులు గాను, మూడే మోజేష్ కార్యదర్శి గాను, మరో ఐదుగురు తో నూతన కమిటి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో విప్పర్తి చంద్రకళ, తులా సత్యనారాయణ, పల్లి సూర్యనారాయణ, అధికారి గంగచలం, ఉల్లంపర్తి నారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్

- ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు పలు గ్రామాల్లో జరగనున్న కార్యక్రమం
- ప్రతీ ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలి
- కింతలి పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకర్





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** మహిళల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతీ గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ నిర్వహించడం జరుగుతుందని కింతలి పి. హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ శంకర్ అన్నారు. ఈ మేరకు పొందూరు మండలం కనిమెట్ట గ్రామంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. ఇందులో భాగంగా రక్తహీనత ,టీబీ , సికిల్ సెల్ అనీమియా పరీక్ష , గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు ,పిల్లలకు టీకా సౌకర్యం ,మహిళలు ,కౌమార దశ లో ఉన్న బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత , పోషకాహారానికి సంబంధించిన అవగాహన వంటి వివిధ రకాల సేవలు అందించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. 48 మందికి హెచ్.టి. ఎన్ స్క్రీనింగ్ , 48 మందికి డి.ఎం స్క్రీనింగ్ , 17 మందికి ఓరల్ కాన్సర్ స్క్రీనింగ్ , 12 మందికి సెర్వికల్ కాన్సర్ స్క్రీనింగ్ , 12 మందికి బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగా మహిళలు , కిషోర్ బాలికలకు స్క్రీనింగ్ , మధుమేహం ,కాన్సర్ వంటి వ్యాధులను ముందుగా గుర్తించనున్నారు. వీటితోపాటు ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన , ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయా పథకాల్లో నమోదు చేయించి వారికి కార్డులు అందించడం జరుగుతుందన్నారు. 18 నుండి 30 సంవత్సరాలు ఉన్న మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు

- మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు
- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె నవీన్ కుమార్ ,డాక్టర్ అనూష లక్కినేని
- కృష్ణాపురం గ్రామంలో స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** మహిళలకు మెరుగైన వైద్య సేవలు , మహిళా ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తాడివలస మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె నవీన్ కుమార్ , డాక్టర్ అనూష లక్కినేని తెలిపారు. పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామంలో తాడివలస పి.హెచ్.సి ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా రక్తహీనత ,టీబీ , సికిల్ సెల్ అనీమియా పరీక్ష , గర్భిణీ స్త్రీలకు ప్రసూతి పరీక్షలు ,పిల్లలకు టీకా సౌకర్యం ,మహిళలు ,కౌమార దశ లో ఉన్న బాలికలకు రుతుక్రమ పరిశుభ్రత , పోషకాహారానికి సంబంధించిన అవగాహన వంటి వివిధ రకాల సేవలు అందించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మహిళలు , కిషోర్ బాలికలకు స్క్రీనింగ్ , మధుమేహం ,కాన్సర్ వంటి వ్యాధులను ముందుగా గుర్తించనున్నారు.వీటితోపాటు ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన , ప్రధానమంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు ఆయా పథకాల్లో నమోదు చేయించి వారికి కార్డులు అందించడం జరుగుతుందన్నారు. 18 నుండి 30 సంవత్సరాలు ఉన్న మహిళలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ఎమ్మెల్యే శ్రీరామదాసు నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన

పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి



**వైఎస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** తెలంగాణ రాష్ట్ర వైర నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ రాదాస్ నాయక్ గారిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వాటర్స్ లో కలిసిన పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, జమ్మలమడుగు ఇంచార్జి సింగం శివమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తే రైతులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనారిటీ వాళ్ళు అంధరు సుఖ సంతోషలతో ఉంటారని ,రాహుల్ గాంధీ గారిని ప్రధానం చేయడమే మనముందున్న ప్రధాన లక్ష్యం అని రాదాస్ నాయక్ గారు ధ్రువకుమార్ రెడ్డి,శివమోహన్ రెడ్డి కి వివరించారు

## గర్భిణీ స్త్రీలకు పౌష్టికరమైన ఆహారం అందించాలి

– ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** గర్భిణీ స్త్రీలకు పౌష్టికరమైన ఆహారం అందించాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు అన్నారు. రణస్థలం మండలం రణస్థలం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో సుపోషిత్ భారత్ సక్షం భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పోషకాహార వస్తువులను భానోజీ నాయుడు అందజేశారు. గర్భిణీ స్త్రీలు , బాలింతలలో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ , సూపర్వైజర్ శరణ్య, ప్రదీప్ , సాయి , అంగన్వాడీ వర్కర్స్ కే అసిరి తల్లి , ఏం అనురాధ , కే భద్రమ్మ , ఏ కామేశ్వరి , ఎల్ రత్నాలు , ఎస్ విజయ , కే భద్రం , ఆశా వర్కర్లు పి పాపమ్మ , కే సత్యవతి , కే సరస్వతి , కే కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి


– టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస్ రావు





**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులు కండాపు శ్రీనివాస్ రావు అన్నారు. పొందూరు మండలం రాపాక గ్రామంలోని జెడ్పీహెచ్ హై స్కూల్లో శుక్రవారం నాడు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మిడ్ డే మీల్స్ సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ ఒక్క విద్యార్థికి రుచికరమైన భోజనాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. మిడ్ డే మీల్స్ సిబ్బంది ఎప్పటికప్పుడు వంటగది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. భోజనం రుచికరంగా ,వేడిగా ఉంటేనే విద్యార్థులు ఇష్టంగా తింటారని , విద్యార్థులకు ఇష్టపడే విధానంగా భోజనం ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ కె శేషగిరి రావు , కూటమి నాయకులు కె చిన్నం నాయుడు , శివ , పాఠశాల ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా నూతన ఎస్పీ గారు



**రాయచోటి సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారిని, జిల్లా నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ,గారు శుక్రవారం రాయచోటి కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన కలెక్టర్ శ్రీ నిశాంత్ కుమార్ ఐఏఎస్ గారిని, జిల్లా నూతన ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు. మర్యాదపూర్వకంగా కలవడంతో జిల్లా అభివృద్ధి, చట్టవ్యవస్థ బలోపేతం, ప్రజాసేవలో పరస్పర సహకారం పై చర్చ. జిల్లా పోలీస్–రెవెన్యూ విభాగాల మధ్య సమన్వయం మరింతగా పెంపొందించుకోవాలన్న ఆత్మీయత. ప్రజల శ్రేయస్సు కోసం కలసి కృషి చేయాలన్న సంకల్పం. ఈ మర్యాదపూర్వక భేటీతో జిల్లా పరిపాలనలో నూతనోత్సాహం, సమన్వయం మరింత బలపడనుంది.

## ప్రక్కిలంకలో స్వస్థనారి స్వశక్త్ పరివార్ క్యాంప్



**తాళ్లపూడి, సెప్టెంబర్19,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ప్రక్కిలంక గ్రామంలో"స్వస్థ నారీ స్వశక్త్ పరివార్" కార్యక్రమం డాక్టర్. హారిక గుప్త పర్యవేక్షణ లో ని ర్వహించారు. ఈ సందర్భంగా 9 మంది గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు, అలాగే 45 మం ది చిన్న వ్యాధులతో బాధపడు తున్న రోగులకు చికిత్సలు అం దించామని ఈ క్యాంపు లో మొ త్తం131 మందికి వైద్య సేవలు అందించబడినట్లు డాక్టర్ హారి క గుప్త తెలిపారు.ఈ శిబిరాన్ని ప్రక్కిలంక నాయకులు యాళ్ల. బాబూరావు, కందుల. నాగు సందర్శించి టీబి కేసులకు ఫుడ్ బాస్కెట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ వెంక టేశ్వరరావు, హెచ్ ఎస్ రాయ్, హెచ్ వి ఆషా బేగం, ఏఎన్ఎం లు, మరియు ఎంఎల్ హెచ్ పి లు పాల్గొన్నారు

# ఘనంగా పోషణ మహోత్సవ కార్యక్రమం.





ఈనెల 17నుంచి అక్టోబర్ 16వరకు రాష్ట్రీయ పోషణ మాసం.

**పోడూరు, సెప్టెంబర్ 19,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం కొత్తపేట అంగన్వాడీ కేంద్రం 8లో శుక్రవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాన్ని సిడిపిఒ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా స్థూలకాయ నివారణ పోషణ్ బి పాడాయి బి భారత్ గురించి చిన్న పిల్లల ఆహార అలవాట్లు వారి సంరక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.తల్లులకు పిల్లలకు అనారోగ్యం గురించి చక్కెర ఉప్పు ఆయిలు వంటలు ఎక్కువ వాడకూడదు చిన్నపిల్లలు ఉబకాయం వలన చాలా రోగాలు వస్తాయని, గర్భవతులు బాలింతలు కూడా ఎక్కువగా వాడకూడదని వివరించారు. ఈకార్యక్రమంను తల్లిదండ్రుల ఆధ్వర్యంలో పోషకాహార వంటలపోటీలు ఈనెల 17 నుండి అక్టోబర్ 16 వరకు ఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.మా చిన్నారుల భవిష్యత్తు కోసం, తినకూడని పదార్థాలకి దూరంగా పెంచుతూ, ఆరోగ్యవంతమైన ఆహారాన్ని మాత్రమే అందిస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నామని,ఇక నుండి ఇంట్లో తయారు చేసిన వంటకాలని ప్రోత్సహిస్తూ, ప్యాకెట్స్లో దొరికే మరియు బేకరీ ఐటమ్స్కు స్వస్తి చెపుతామని పసిపిల్లలకు తల్లి పాలు మొదలు బలవర్ధకమైన ఆహారాన్ని ఇస్తూ బిస్కెట్స్, చాక్లెట్స్, కూల్డ్రింగ్స్, చిప్స్, ఐస్క్రీమ్స్ కు దూరంగా ఉంచుదామని, ముఖ్యంగా, ఆరోగ్యానికి చేటుచేసే ఉప్పు మరియు చక్కెరను మానేద్దాంఅంటూ,పరిసరాలు పరిశుభ్రంగా మరియు పచ్చగా ఉండటానికి చెట్లను నాటుదాంఅని, బంగారు భవిష్యత్తుకి బాటలు వేయుటకు తల్లిగా, తండ్రిగా, పౌరునిగా, పౌరురాలిగా ఉంటామని పిల్లల తల్లిదండ్రులు ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గ్రామ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, బాలింతలు, గర్భిణీ స్త్రీ లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలి






జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాజంపేట సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాజంపేట నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు మరియు సిబ్బంది నిబద్ధతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మార్వోలు ఎంపీడీవోలు వివిధ శాఖల మండల స్థాయి సిబ్బంది తదితరులతో రెవెన్యూ, వ్యవసాయం ఉద్యానవనం, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాజంపేట నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశాన్ని ప్రారంభించిన రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన.రాజంపేట నియోజకవర్గానికి సంబంధించిన వివిధ అంశాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిపాలనలో సమస్య వచ్చిన తర్వాత దానిపై స్పందించడం కాకుండా ప్రో యాక్టివ్ గా ఉండాలని, సమస్య రాకముందే సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా పాలన సాగాలని పేర్కొన్నారు. రాజంపేట మున్సిపాలిటీకి సంబంధించి డ్రైనేజీ వ్యవస్థ చెత్త సేకరణ ప్రజారోగ్య సిబ్బంది తదితర అంశాలపై రాజంపేట మున్సిపల్ కమిషనర్ తో వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నీటి సరఫరా పై దృష్టి సారించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లను, శానిటేషన్ సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకొని సురక్షితమైన నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయంపై సమీక్షిస్తూ రాజంపేట నియోజకవర్గం లో పండిస్తున్న వివిధ రకాల పంటలు వాటి విస్తీర్ణత దృష్టి సారించాల్సిన అంశాలపై వ్యవసాయ శాఖ అధికారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యానవన శాఖ గురించి సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఎక్కువగా పండిస్తున్న మామిడి అరటి పంటలపై వివరాలు అడిగి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలు మరియు ఇతర సమస్యలపై వివరాలను ఉద్యానవన శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. పశు సంవర్ధక శాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో పశుసంపద వాటికి వ్యాక్సినేషన్ కార్యక్రమం సరిగా జరుగుతోందా లేదా వంటి అంశాలను పశుసంవర్ధక శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. రహదారులు మరియు భవనాలు శాఖలో పెండింగ్ పనులపై వివిధ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రహదారులు మరియు భవనాల శాఖ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రస్థాయి రహదారులు జాతీయ రహదారులతో కలిసేలా ప్రణాళికల రూపొందించుకొని ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మరియు ఐసిడిఎస్ శాఖలవారు సమన్వయంతో పని చేయాలన్నారు. అదనపు పీహెచ్సీలు అవసరమైన చోట నివేదికలను తయారు చేసే వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలన్నారు. విద్యాశాఖ పై సమీక్షిస్తూ నియోజకవర్గంలో ఏ ఏ పాఠశాలల్లో ఏ సబ్జెక్టులలో విద్యార్థుల నైపుణ్యత తక్కువగా ఉంది ఎందుకు తక్కువగా ఉంది వంటి ప్రశ్నలు విద్యాశాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకంలో బస్సులలో ఆకుపన్సి రేషియో తదితర అంశాలపై ఆర్టీసీ శాఖ అధికారిని వివరాలను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ శాఖపై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్, లేఔట్లలో నిర్మాణాలు పూర్తి కాకపోవడానికి కారణాలు తదితర అంశాలను హౌసింగ్ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ నీటి సరఫరాపై సమీక్షిస్తూ ప్రస్తుతం చేపడుతున్న వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుపై వివిధ వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ ప్రధానమంత్రి కుసుం మరియు ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాలపై వివిధ అంశాలను అడిగి తెలుసుకున్నారు. చెత్త సేకరణ పై దృష్టి సారించాలని అని మండలాల ఎంపీడీవోలను ఆదేశించారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలలో దృష్టి సారించాల్సిన అంశాల గురించి చెప్పాలని ఎంపీడీవోలను అడగగా సంబంధిత మండలాల ఎంపీడీవోలు వివిధ అంశాలను జిల్లా వివరించారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన, రాజంపేట నియోజకవర్గం మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతను పాటించండి - ఆరోగ్యాన్ని కాపాడుకోండి

డాక్టర్లు రోషణి, హేమలత




**దువ్వూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి న్యూస్)** దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లోని చిన్న సింగనపల్లి , నీలపురం విలేజ్ హెల్త్ కేంద్రం ల యందు స్వస్థనారీ సశక్త్ పరివార్ అభియాన్ ప్రోగ్రాంను వైద్యాధికారి డాక్టర్ రోషణి, మరియు డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీలకు అన్నీ రకాల వైద్య సేవలు అందించారు ,స్త్రీలకు ఏ విధమైన ఆరోగ్య పరీక్షలు అవసరం అయినా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని మరియు ప్రధాన మంత్రి జన్మదిన సందర్భంగా ప్రారంభించిన ఈ పథకాన్ని ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకొని, ఈ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని ఆదేశించడం జరిగినది. ఈ ప్రోగ్రాం ఈ నెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమం లో గర్భవతులు బాలింతలకు చెకప్ , వ్యాధి నిరోధక టీకాలు వేయడం , అసంక్రమిత వ్యాధుల పరీక్షలు భాగంగా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ పరీక్షలు 18 సంవత్సరాలు పైబడిన వారికి నిర్వహించడమైనది మరియు ఆయుష్మాన్ భారత్ లో భాగంగా పి ఎం జె ఏ వై కార్డ్ ఆన్లైన్, కౌమార బాలికలకు రక్తహీనత పరీక్షలు, రుతుక్రమ పరిశుభ్రత గురించి తెలియజేయుట జరిగింది పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం గురించి అంగన్వాడీ సూపర్వైజర్ వరలక్ష్మి, సూపర్వైజర్ కళావతి, తల్లులకు తెలియజేయుడ మైనది. ఈ కార్యక్రమంలో, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ ,విజయ కుమారి, శాంతకుమారి ,, సూపర్ విసర్స్ శివగాంగరాజు, సువర్ణ, మల్లేశ్వరమ్మ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏ ఎన్ మ్స్, ఆశా కార్య కర్తలు, అంగన్వాడీ టీచర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రైనేజీవ్యవస్థనుమెరుగుపరచండి గ్రామస్తుల ఆవేదన



**తాళ్లపూడి, సెప్టెంబర్19,ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రా మంలో డ్రైనేజీ వ్యవస్థ సక్ర మంగా లేని కారణంగా గ్రామం లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని మద్దుకూ రి. గంగాధర్ మరియు స్థానికు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గార్లమ్మ గుడి వద్ద నుండి సుగంధి చెరువు వరకు ఒక ప్రక్క మాత్ర మే డ్రైనేజీ ఉండడం కారణంగా మురుగు నీరు నిల్వ ఉన్న కారణంగా దో మల తో చిన్న పిల్లలు, వృద్ధు లు ఇబ్బందులు పడుతున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. అ దే రోడ్డులో రెండవ సైడ్ కూడా డ్రై నేజ్ ఏర్పాటు చేయాలన్నా రు. డ్రైనేజీ విషయం పై స్థానిక శాసనసభ్యులు ముప్పిడి. వెం కటేశ్వరరావు ను సంప్రదించగా సమస్యను త్వరలోనే పరిష్క రించడం జరుగుతుందని హామీ ఇచ్చినట్లు తెలిపారు

## పశువులు మృత్యువాత పడకుండాముందస్తుజాగ్రత్తలు



**తాళ్లపూడి, సెప్టెంబర్19, ప్రజాజ్యోతి న్యూస్** పెద్దేవం గ్రామంలో గేదెలు వరు సగా మృత్యువాత పడుతున్న నేపథ్యంలో మరి ఏ ఇతర జం తువులకు వ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని వెటర్నరీ డాక్టర్ సుంకర వరల క్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెద్దేవం గ్రామంలో జొన్నలగడ్డ సత్యనా రాయణ అనే రైతు గేదె మర ణించగా పోస్టుమార్టం చేసి శాంపిల్స్ టెస్టులకు పంపించ డం జరిగిందని అన్నారు. అం తేకాకుండా ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం పెద్దేవం గ్రా మంలో సచివాలయం సిబ్బంది నాలుగు టీములుగా ఏర్పడి గ్రామంలో ఉన్న పాడి పశువుల కు వ్యాధి సోకకుండా నత్తల ని వారణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. శుక్రవా రం సాయంత్రానికి గ్రామం మొ త్తం పూర్తవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ ఎం. బాలాజీ శంకర్, జూనియర్ వెటర్నరీ అధికారి పి. వెంకటేశ్వరరావు, సచివా లయ సిబ్బంది వి శ్రీనివాస ప్ర సాద్, జంతు సంరక్షణ అసిస్టెం ట్ ఎం వి మణికంఠ, డి శివకృ ష్ణ ,ఎం. మణి రాజు మరియు రైతులు తదితరులు పాల్గొ న్నారు

## మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ దుర్మార్గం




**గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయడం దుర్మార్గ చర్యని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.శుక్రవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సుమతి పిలుపులో భాగంగా విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కొరకు మరియు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,మన ప్రభుత్వం అధికారంలోకి వస్తే 100 రోజుల్లో విద్యార్థులు కష్టాలు తీరుస్తామని విద్యార్థు లకు ఏ కష్టాలు కూడా ఉండవు వారికి అండగా నేను ఉంటా నని హామీ ఇచ్చిన నారా లోకేష్ ఇచ్చిన హామీలను అమలుపరచకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగాన్ని నడుపుతున్నారని మండిప డ్డారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందరిని ద్రాక్ష లాగా ప్రైవేట్ పరం చేస్తుందని, ప్రైవేటీకరణ తో పేదలకు వైద్యం అందే పరిస్థితి ఉండదు. ప్రభుత్వమే వైద్య కళాశాలను నడపాలని వారు డిమాండ్ చేశారు. పీపీపీ విదానాన్ని రద్దు చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ ఎఫ్ పట్టణ సహాయ కార్యదర్శి ఫర్హాన్,పట్టణ నాయకులు శంకరప్పా,ప్రవీణ్ నాయక్, వీరేష్,భాస్కర్,మోహన్ తేజ, అఖిల్,ప్రవీణ్,అరుణ్,దేవేంద్ర, రాజు,సంతోష్,వంశీ తదితరు లు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన మేరకు యూరియా పంపిణీ



**బాపట్ల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరిపడా యూరియాను అందుబాటులో ఉంచి పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్కేలు మరియు పిఏసిఎస్ కేంద్రాల ద్వారా 16 చోట్ల మొత్తం 267 మెట్రిక్ టన్నుల యూరియాను 2,689 మంది రైతులకు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. ఇంకా 136 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల పంటల రక్షణకు, దిగుబడులు పెంపుదలకు అవసరమైన ఎరువులు సమయానుసారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు .

## కార్పొరేట్ మంగళ షాపులను తొలగించాలని సంతకాల సేకరణ చేసిన ప్రతులను మున్సిపల్ కమిషనర్ కి ఇచ్చిన క్షవర వృత్తిదారులు



**గుంతకల్లు సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ మంగళ షాపులు తొలగించాలని క్షవర వృత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు చేసి,గత రెండు రోజులుగా గుంతకల్లు పట్టణంలో ప్రజల తో సంతకాలు సేకరణ చేసిన పత్రాలను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ కి క్షవర వృత్తి దారుల సంఘం నాయకులు దాదాపు 3,000 మంది ప్రజల సంతకాలు చేసిన ప్రతులను మరియు క్షవరవృత్తిదారుల డిమాండ్స్ పత్రాలను కమిషనర్ కి ఇవ్వడం జరిగినది. ఈ కార్య క్రమానికి క్షవర వృత్తి దారుల సంఘం కోశాధికారి ఎం.బ్రహ్మ కుమార్ అధ్యక్షతన జరిగిన. ఈ కార్యక్రమానికి జిల్లా కన్వీనర్ బి.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై క్షవర వృత్తిదారులు గత 15 రోజులుగా ఈ ఉద్యమం చేస్తున్న అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులు గాని స్పందించలేదని నాయకులు మండిపడినారు. ఇప్పటికైనా గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు చొరవ తీసుకొని క్షవర వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న మంగలి వృత్తిదారుల కు అండగా నిలబడి ఇతర కులాలు, మతాలు వారు నిర్వహిస్తున్న కార్పొరేట్ మంగళ షాపులు తొలగించాలని తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ చైర్ పర్సన్,వార్డు కౌన్సిలర్లు కూడా స్పందించి సాంప్రదాయ క్షవర వృత్తిని రక్షించి వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న 1500 కుటుంబాలను రోడ్డు పాలు కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి సూరి, సంఘం నాయకులు అజయ్,సురేంద్ర,శివ, ఎర్రిస్వామి, చంద్ర, .చరణ్, బాల, కుమార్, స్వామి, బాలకృష్ణ, అనిల్, అంజి, సాగర్, మురళీ, ప్రసాద్, పవర్, శేఖర్, గణేష్, రంగా, వీరాంజనేయులు మొదలగు నాయకులు పాల్గొనడం జరిగింది.

## వేగవంతంగా భూసేకరణ పరిశ్రమల రాకతో పెరగనున్న ఉపాధి అవకాశాలు

### గుడ్లూరులో పరిశ్రమల హబ్
### జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



**సెప్టెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజాజ్యోతి )** కందుకూరు డివిజన్ గుడ్లూరు మండలం చేవూరు గ్రామం కొత్త పారిశ్రామిక విప్లవానికి సాక్ష్యంగా మారబోతోంది. ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వం వేగవంతంగా భూసేకరణ చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 15,090 ఎకరాలు అవసరం కాగా, ఇప్పటివరకు 1,875 ఎకరాల భూసేకరణ పూర్తై పరిశ్రమల కోసం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరింత వేగంగా భూసేకరణ కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

**పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు**

ఈ హబ్‌లో భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి ప్రధాన పరిశ్రమలు స్థాపనకు సిద్ధమవుతున్నాయి. వీటి ద్వారా ప్రత్యక్షంగా వేలాది ఉద్యోగాలు స్థానిక యువతకు లభించనున్నాయి. పరోక్షంగా అనేక ఉపాధి అవకాశాలు వ్యాపారాలు, రవాణా, సేవా రంగాల్లో ఏర్పడతాయి. ఇది కేవలం గుడ్లూరు మండలానికి మాత్రమే కాకుండా, మొత్తం జిల్లాకు ఒక పెద్ద ఆర్థిక బలం కలిగించనుంది.

**భూములు కోల్పోయిన వారికి భరోసా**

పరిశ్రమల కోసం తమ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయమైన పరిహారం అందిస్తోంది. సంతృప్తి కరమైన నష్టపరిహారం, పునరావాసం, పునరుద్ధరణ చర్యలతో భూములు ఇచ్చిన కుటుంబాలకు తగిన భద్రతతో పాటు భరోసా కల్పిస్తోంది.

**ప్రాంతీయ అభివృద్ధికి నాంది**

ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటుతో ప్రాంతీయ అభివృద్ధికి కొత్త నాంది పలుకనుంది. రోడ్లు, విద్యుత్, నీరు వంటి మౌళిక వసతులు మరింత మెరుగుపడతాయి. దీనితోపాటు చిన్న చిన్న వ్యాపారాలు, స్టార్టప్ కంపెనీలు కూడా వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంది. స్థానిక యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు లభించడం ద్వారా వారు పరిశ్రమల్లో ఎక్కువగా ఉద్యోగాలు పొందుటకు అవకాశాలు కలవు. చేవూరు గ్రామంలో ప్రారంభమైన ఈ భూసేకరణ భవిష్యత్తు తరాల కోసం ఒక అభివృద్ధి పథం. పరిశ్రమల రాకతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు జీవనోపాదికి స్థిరపడతాయి. రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు, ఉపాధి అవకాశాలను కల్పించడం ద్వారా ప్రభుత్వం సమగ్రాభివృదద్ధికి కృషిచేస్తోంది.

## ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలను కాపాడటమే జిల్లా యంత్రాంగం ప్రథమ కర్తవ్యం కావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు.



**సెప్టెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి)** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీసీ హాలులో జిల్లా డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ విపత్తుల సమయాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సురక్షితంగా కాపాడేందుకు ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. ఆహారం, మందులు, తాగునీరు, దుప్పట్లు మొదల్కైన కనీస సౌకర్యాలు సమకూర్చే వ్యాపారుల జాబితాను, చెట్లను, విద్యుత్ లైన్లను తొలగించేందుకు జేసీబీ నిర్వాహకుల జాబితా, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ప్రైవేటు పాఠశాలల బస్సుల వివరాలు, వైద్యసేవలు అందించేందుకు అందుబాటులో వున్న ఆసుపత్రుల సమాచారం మొదల్కైన అన్ని వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. రోప్ లు, అగ్నిమాపక పరికరాలు మొదలైన అత్యవసర సామాగ్రిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంగన్‌వాడీలు, పాఠశాలలు, ఆసుపత్రులు, ఇతర ప్రభుత్వ కట్టడాలు దృఢంగా వున్నాయా, లేవో ముందుగానే అంచనా వేసి, ముందస్తు నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సమయాల్లో అప్రమత్తంగా వుంటూ ఏ ఒక్కరికి నష్టం కలగకుండా చూడడమే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కమిటీ ప్రధాన లక్ష్యంగా కలెక్టర్ పేర్కొన్నారు. కమిటీలోని అధికారులందరూ వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ, డిఆర్‌వో విజయ్‌కుమార్, ఆత్మకూరు, కావలి ఆర్డీవోలు పావని, వంశీకృష్ణ, పశుసంవర్ధక, మత్స్యశాఖ జేడీలు రమేష్‌నాయక్, శాంతి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, డిటిసి చందర్, ఎలక్ట్రికల్ ఎస్ఈ విజయన్, సోమశిల ఎస్ఈ వెంకట రమణారెడ్డి, అగ్నిమాపకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ వి.అజిత ఆదేశాలతో గురువారం జిల్లా వ్యాప్తంగా లాడ్జిలను మరియు వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన నెల్లూరు జిల్లా పోలీసులు



**సెప్టెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు, అడిషనల్ యస్.పి(అడ్మిన్) గారి సూచనలు మేరకు, జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు 18.09.25 న రాత్రి 09.00 గంటల నుండి రాత్రి 11.00 గంటల వరకు లాడ్జిలనుమరియు వాహనాల తనిఖీ మరియు లాడ్జిలను ఆకస్మిక తనిఖీ చేసిన నెల్లూరు పోలీసులు. 31 లాడ్జీలను ఆకస్మిక తనిఖీలు చేశారు. లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలులో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వివరాలపై ఆరా తీశారు. లాడ్జిల యాజమాన్యం అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచనలు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు. అన్ని కూడళ్ళు, హైవే, ప్రవేశం, నిష్క్రమణ ప్రాంతాలలో విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేసి, నేరపూరిత కార్యక్రమాలు జరగకుండా, అక్రమ రవాణా అడ్డు కట్టకు ముమ్మరంగా చర్యలు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి. హెల్మెట్ ధరించాలి. లైసెన్స్ లేని, మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్ వంటివి నిర్మూలించాలి. అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించాలని ఆదేశాలు. జాతీయ రహదారులపై రాంగ్ రూట్ లలో వెళ్ళవద్దు. గమ్యాలకు క్షేమంగా చేరాలని, ఇతరులకు, తమకు ప్రాణనష్టం జరగకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజబుల్ పోలీసింగ్ ముమ్మరం చేయాలని ఆదేశాలు.

## పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**సరుబుజ్జి ,ప్రజా జ్యోతి న్యూస్:** సరుబుజ్జిలి మండల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ సమక్షంలో ప్రాంతీయ పశువైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ రోణంకి ఆనందరావు ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించారు. ఈ టీకా కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.ఆనందరావు మాట్లాడుతూ వ్యాధి రాకముందే ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారన్నారు.కావున పశు పోషకులు తప్పనిసరిగా అన్ని పశువులకు వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు.నాలుగు నెలల వయస్సు గల దూడ నుండి అన్ని వయస్సుల పశువులకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు.7 నెలలు దాటిన పశువులకు మాత్రం ఈ టీకా వేయించ కూడదని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది తమ్మినేని ప్రతాప్, ఎ .ఎం.సి డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు,గ్రామ పెద్దలు బెండి శ్రీనివాసరావు,కూన రమణ,పాతిన శ్రీనివాసరావు,చింతాడ తేజ సి. హెచ్ ధనుంజయ , పాడి రైతులు ,వెన్నెలవలస ఎచ్చెర్ల పశువైద్య డిప్లొమా విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా మ్యాపింగ్‌లో నిర్లిప్తత వద్దు జాయింట్ సీఈవో వెంకటేశ్వర్లు




**బాపట్ల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఎన్నికల సంబంధిత 2002, 2025 సంవత్సరాల ఓటర్ల జాబితాను ఖచ్చితంగా మ్యాపింగ్ చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ జాయింట్ సీఈవో వెంకటేశ్వర్లు ఆదేశించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాజధాని అమరావతి నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ఆఫ్ ఎలక్టోరల్ డేటా శిక్షణపై వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో నిర్లిప్తతకు తావులేదని స్పష్టం చేశారు. మ్యాపింగ్ ప్రక్రియను ఈనెల 26వ తేదీలోపు పూర్తిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి.ఆర్.ఓ. జి. గంగాధర్ గౌడ్, ఆర్డీవో పి. గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, ఈఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పాఠశాలల తైక్వాండో కోచ్ మాస్టర్ కె.గోపి నాయుడును సత్కరించి అభినందించిన టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ...



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** కేంద్ర మంత్రిత్వ శాఖ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ వారి ప్రతిష్టాత్మక 'సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు-2025'ను అందుకున్న టీటీడీ పాఠశాలల తైక్వాండో క్వాండో కోచ్ మాస్టర్ కె.గోపి నాయుడును టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి అభినందించారు. తిరుపతిలోని భానుప్రకాష్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాస్టర్ గోపి నాయుడు టీటీడీ పాఠశాలల విద్యార్థులకు అందిస్తున్న తైక్వాండో శిక్షణ, విద్యార్థులు సాధించిన విజయాలను భాను ప్రకాష్ రెడ్డి గారికి వివరించారు. అనంతరం క్రీడల్లో గోపీనాయుడు సేవలకు గుర్తింపుగా అందుకున్న 'సుభాష్ చంద్రబోస్ ఐకాన్ అవార్డు-2025'ను ఆయన చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులకు ఆత్మ రక్షణ విద్య, శరీర దృఢత్వం ఎంతో అవసరమని భాను ప్రకాష్ రెడ్డి తెలిపారు.

## మెట్టెక్కివలసలో స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్






**ఆమదాలవలస ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆముదాలవలస మున్సిపల్ పరిధిలో గల మెట్టెక్కి వలస సచివాలయం స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబం కొరకు ఈ నెల 17 సెప్టెంబర్ నుంచి రెండో అక్టోబర్ వరకు జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు మెట్టెక్కివలస హార్బర్ సెంటర్ డాక్టర్ సాయి కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారుగా 80 నుంచి 100 వరకు పేషెంట్లకు ఉచితంగా రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు షుగర్ పరీక్షలు మొదలగు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం వాటికి సంబంధించిన మందులను ఉచితంగా పంపిణీ చేసి పలు సూచనలు , సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఏఎన్ఎమ్స్ మిగతా స్టాఫ్స్ ఆశా వర్కర్స్ తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 2027జమిలి ఎన్నికలు జరిగినా,2029సాధారణ ఎన్నికలు జరిగినా అధికారంలోకి వచ్చేది పార్టీనే

**సెప్టెంబర్ 19 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** వేధించే అధికారులు పై మేం అధికారం లోకి వస్తే మళ్ళీ పునర్విచారణ చేస్తాం.. కాకాణి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీల సర్పంచులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు చెక్ పవర్ తీసివేయడం,సర్పంచ్ పదవి నుండి తొలగించడం, గ్రామంలో వీధిలైట్లు, పారిశుధ్యం సంబంధించిన బిల్లులు చెల్లించకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులను బెదిరించి గ్రామాల అభివృద్ధికి నిర్వహణకు అవాంతరాలు కలిగించడం, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన సర్పంచులు , స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పట్ల అవమానకరంగా ప్రవర్తించడం తదితర విషయాలపై చర్చించడానికి గ్రామపంచాయతీ సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో కలిసి మాజీ మంత్రి మరియు జిల్లా పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయానికి వెళ్లి జిల్లా పంచాయతీరాజ్ అధికారిని కలిసారు. ఈ సందర్భంగా కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు నెల్లూరు జిల్లాలో సర్పంచులను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లాలో 95 శాతం మేర వైఎస్ఆర్సిపి పార్టీ సానుభూతిపరులు, మద్దతుదారులు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులుగా ఉన్నారని ముఖ్యంగా గ్రామ మహిళా సర్పంచ్ లను అవినీతి చేశారని అబద్ధపు ప్రచారాలు చేసి వారి చెక్ పవర్ రద్దు చేయడం, వారి పదవులు తప్పించడం చేస్తున్నారని విచారణ పేరుతో మా సర్పంచ్ లను తొలిగించాల్సిన్ అవసరం లేదని తమకు చెబితే తామే రాజీనామా చేస్తామని,కొందరు ఉద్యోగులను వైసీపీ సానుభూతిపరులు అని ముద్ర వేసి వేదింపులకు గురిచేస్తున్నారని, అధికారం శాశ్వతం కాదని జెమిలీ ఎన్నికలు వచ్చినా,సాధారణ ఎన్నికలు వచ్చినా ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ పార్టీ అధికారం లోకి వస్తుందని అప్పుడు మళ్ళీ పునర్విచారణ వుంటుందనే విషయం అధికారులు గుర్తుపెట్టుకోవాలి కాకాణి అధికారులు హెచ్చరించారు.



## కర్నూలు జిల్లా దివ్యాంగులకు శుభవార్త






**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్ 19** 2025 సం, సెప్టెంబర్ నెల 17 వ తేదీన గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రధానమంత్రి దివ్యాస కేంద్ర పిఎండికే నవోదయ టీసీపీసీ సెంటర్ బిల్డింగ్ కర్నూలులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి అలిటంకో ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం సహాయ నిధుల ద్వారా 5 జిల్లా కలిసి మన కర్నూలు జిల్లాలో ఈ ప్రాజెక్టుని ప్రవేశపెట్టడం జరిగింది వీటి ద్వారా దివ్యాంగులకు చాలా ఉపయోగంగా బ్యాటరీ వెహికల్స్ మ్యానుఫ్యాక్చర్ తయారు చేయడం రిపేర్లు చేయడం తదితర అవసరాల కోసం ఈ భవనాన్ని కేటాయించడం జరిగింది. ఎందుకంటే ఇంతకాలం నిరూపయోగంగా ఉన్నటువంటి ఈ బిల్డింగ్ ని కర్నూలు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అలాగే దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అలాగే రెవెన్యూ అధికారులు, పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఈ భవనాన్ని శుభ్రం చేసి మరమ్మత్తులు చేయడానికి ఆర్ అండ్ బి వారికి అప్పగించడం జరిగింది అందుకని ఐదు జిల్లాలకు సంబంధించినటువంటి. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్రధానమంత్రి దివ్యాస కేంద్ర పిఎండికే నవోదయ టీసీపీసీ సెంటర్ బిల్డింగ్ కర్నూలులి ఈ సెంటర్ త్వరలోనే దివ్యాంగుల కోసం అందుబాటులోకి రాబోతుంది కాబట్టి మన ఎంతో అవసరంగా ఉంటుంది కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క దివ్యంగా సోదరీ సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మనవవి.

## తుషార్ డూడి ఐపీఎస్‌కు బాపట్ల జిల్లా పోలీస్ అధికారుల ఘన వీడ్కోలు



**బాపట్ల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా మాజీ ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ కి జిల్లా పోలీస్ అధికారులు ఆత్మీయంగా వీడ్కోలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 18న స్థానిక గౌతమ్ గ్రాండ్‌లో జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ప్రస్తుత జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, తుషార్ డూడి ని దుశ్శాలువుతో, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తుషార్ డూడి శాంతి భద్రతల పరిరక్షణలో, క్లిష్ట పరిస్థితులను సున్నితంగా ఎదుర్కొనే విధానంలో ప్రత్యేకత సాధించారని తెలిపారు . బదిలీపై వెళ్తున్న చిత్తూరు జిల్లాలో కూడా అదే విధమైన సేవలు కొనసాగించాలని ఎస్పీ ఉమామహేశ్వర్ ఆకాంక్షించారు.తుషార్ డూడి ఐపీఎస్ మాట్లాడుతూ, బాపట్ల జిల్లా పోలీస్ బృందం చూపిన కృషి వల్లే శాంతి భద్రతలు సమర్థవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. వరదల సమయంలో, విఐపి బందోబస్తులో, అలాగే నేరాల నియంత్రణలో అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేశారని ఆయన అభినందించారు. 2024 జూలై 17న రెండవ నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన తుషార్ డూడి తన పదవీకాలంలో సైబర్ నేరాల నిరోధానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విశేష ఫలితాలు సాధించారు. నకిలీ వెబ్‌సైట్లు, డిజిటల్ అరెస్ట్ తరహా మోసాలు, ప్రభుత్వ పథకాల పేరుతో జరిగిన మోసాలను ఛేదించడంలో ఆయన నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో సి.సి.ఎస్. డి.ఎస్.పీ. జగదీష్ నాయక్, డి.సి.ఆర్.బీ. డి.ఎస్.పీ. బాలమురళి కృష్ణ, రేపల్లె, బాపట్ల, చీరాల డి.ఎస్.పీలు, జిల్లాలోని సి.ఐలు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగ్గురు నిందితులు అరెస్ట్.

**సులువుగా డబ్బులు సంపాదించాలని సోషల్ మీడియాలో వీడియో కాల్స్ తో అక్రమాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులు.తక్కువ ధరకే పొలాలు అమ్ముతామని మోసాలు.**

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 19** కర్నూల్ టూ టౌన్ పిఎస్ లో నిందితుల వివరాలు వెల్లడించిన.కర్నూల్ టూ టౌన్ సీఐ నాగరాజరావు.గారు మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కర్నూలు టూ టౌన్ పిఎస్ కర్నూలు సి ఆర్ నంబర్ 237/2025 యు/ఎస్ 308(5),318(4),61(2)(ఎ) ఆర్/డబ్ల్యూ 3(5) డేటెడ్13.09.2025 ముద్దాయిలు: 1.చిక్కిరి మల్లేశ్, వయస్సు 27 సం,తండ్రి పేరు చిక్కిరి సత్తయ్య,ఇంటి నంబరు-3-138, బలరాంనగర్, కల్వకుర్తి టౌన్ మరియు మండలము,నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము, 2.పెరుమాళ్ల మేరీ, వయస్సు 26 సం,భర్త పేరు చిక్కిరి మల్లేశ్,తండ్రి పేరు పెరుమాళ్ల రామస్వామి, హెచ్ నంబర్. 3-138, బలరాం నగర్, కల్వకుర్తి గ్రామము మరియు మండలము, నాగర్ కర్నూలు జిల్లా, తెలంగాణ రాష్ట్రము, 3.మొల్గరి మల్లిక లిల్లీ,వయస్సు 33 సం,భర్త: మొల్గరి మల్లేశ్, సొంత ఊరు కమ్మ గూడెం, మర్రిగూడ మండలం, నల్గొండ జిల్లా,ప్రస్తుతము కల్వకుర్తి గ్రామము మరియు మండలము, నాగర్ కర్నూలు జిల్లా,తెలంగాణ రాష్ట్రము పై తెలిపిన ముద్దాయిలు అందరూ కలిసి, అక్రమంగా డబ్బులు సంపాధించాలనే కుట్ర పన్ని, సంయుక్తరెడ్డి పేరుతో ఒక ట్విట్టర్ అక్కౌంట్ ఓపెన్ చేసి, న్యూడ్ వీడియో కాల్స్ పేరుతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తూ, అలాగే కర్నూలు టౌన్ లోని ఒక వ్యక్తిని కూడా ట్రాప్ చేసి న్యూడ్ వీడియో కాల్స్ మాట్లాడి, విలువైన పొలాలు తక్కువ దరకే అమ్ముతాము అని నమ్మించి పలు దఫాలుగా ఫిర్యాది ని మరియు అతని కుటుంబ సభ్యులను చంపుతాము అని బెదిరించి, బలవంతంగా ఫిర్యాది నుండి సుమారుగా రూ.3,80,00,000/- (అక్షరాల మూడు కోట్ల ఎనబై లక్షల రూపాయలు) అక్రమ వసూళ్లు చేసుకుని, అందులో నుండి రూ.41,26,000/- (అక్షరాల నలబై ఒక్క లక్షల ఇరవై ఆరు వేల రూపాయలు) విలువ కలిగిన రెండు కార్లు, ఒక మోటార్ సైకల్ మరియు బంగారు ఆభరణాలు వస్తువులను కొని, మిగిలిన డబ్బులు రూ.33,874,000/-



(అక్షరాల మూడు కోట్ల ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై నాలుగు వేల రూపాయలు) లను ముగ్గురు కలిసి జల్సాలకు వాడుకున్నారు. ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడము అయినది.కావున ఇలాంటి మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు రెండవ పట్టణ పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

# కదం తొక్కిన వైసిపి శ్రేణులు



- మెడికల్ కళాశాల ప్రవేటీకరణకు నిరసనగా వైకాపా ఆందోళనలు
- సిక్కోలు నుండి పార్వతీపురం కు చేరిన శ్రేణులు
- పార్వతీ పురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదుట నిరసన
- మాజీ స్పీకర్ ,జిల్లా అధ్యక్షుల సూచనలతో మెంటాడ స్వరూప్ పర్యవేక్షణలో దిగ్విజయంగా కార్యక్రమం
- ప్రభుత్వ మెడికల కాలేజీలను ప్రవేటుకు దారాదత్తం చేస్తే ఊరుకోం
- ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి
- రాష్ట్రానికి ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ తీసుకురాలేని అసమర్థుడు చంద్రబాబు: జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్
- కూటమి పాలనలో పేదవాడికి దూరమైన వైద్య విద్య
- చంద్రబాబు తీసుకుంటున్న వైద్య ,విద్య విధానాలను ఎండగడతాం : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం





**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ విద్యను అంగడి సరుకుగా మారుస్తునా కూటమి ప్రభుత్వ తీరుకు నిరసనగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పార్టీ అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు మన్యం జిల్లా పార్వతీపురంలో నిర్వహించిన చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం విజయవంతం అయింది. మాజీ మంత్రి ,జిలా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్,మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, సూచనల మేరకు రాష్ట్ర యువజన విభాగంగా ఉపాధ్యక్షులు మెంటాడ స్వరూప్ పర్యవేక్షణలో కార్యక్రమం దిగ్విజయంగా జరిగింది. అన్ని నియోజకవర్గాల నాయకులను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమానికి వివిధ హోదాల్లో గల నాయకులు , కార్యకర్తలు హాజరయ్యేలా మెంటాడ స్వరూప్ ప్రత్యేకంగా పర్యవేక్షించారు. మెడికల్ కాలేజీల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ సిక్కోలు నుండి మన్యం జిల్లా పార్వతీపురం కు వైకాపా నాయకులు కదం తొక్కారు.ప్రవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని పార్వతీపురం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ముందుగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ సామాన్య , పేద ,బడుగు వర్గాలకు విద్యా విద్యను దూరం చేసే పీపీపీ విధానం దుర్మార్గమైన చర్య అన్నారు. కూటమి పాలనలో పేదవాడికి వైద్య విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. సుదీర్ఘకాలం పాటు రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పడం కాదని రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాలను అయినా ప్రభుత్వ పరంగా తీసుకువచ్చావా అని ప్రశ్నించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్య శాఖను ప్రవేట్ కు అప్పగించడం హేయనీయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రవేట్ కు దారాదత్తం చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ దుర్మార్గాన్ని వైసీపీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే వైసీపీ పోరాటాన్ని మరింత ఉదృతం చేస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర యువజన ఉపాధ్యక్షులు మెంటాడ స్వరూప్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులో ఉండాలన్న దృఢ సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుడితే వాటిని కూటమి ప్రభుత్వం అన్యాయంగా ప్రవేటీకరణ చేస్తుందన్నారు. చంద్రబాబు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు అండగా వైకాపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు మాట్లాడుతూ కూటమి పాలనలో వైద్య విద్య పేదవాడికి అందని ద్రాక్షగా మారిందన్నారు. జగన్మోహన్ రెడ్డికి మంచి పేరు వస్తుందనే అక్కస్సు తో నిధుల కొరత చూపిస్తూ చంద్రబాబు మెడికల్ కాలేజీలను ప్రవేటు కు అప్పగించడం దుర్మార్గని ,ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం వైద్య విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని , ఏ ఒక్క పేదవాడికి వైద్య విద్య దూరం కాకూడదని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ,మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి , గొర్లె కిరణ్ కుమార్ , జిల్లా అధికార ప్రతినిధి నిధి కోట గోవింద రావు ,వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి ,కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు , యువజనవిభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు మెంటాడ స్వరూప్, చింతాడ రవికుమార్,,ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, ,రాష్ట్ర కార్యదర్శి పార్లమెంట్ సాడి శ్యాం ప్రసాద్ రెడ్డి , , వెలమ సామాజిక వర్గ రాష్ట్ర అధ్యక్షుడు అంబటి శ్రీను , తూర్పు కాపు సామాజిక వర్గ అధ్యక్షులు మామిడి శ్రీకాంత్,మాజీ జెడ్పిటిసి సనపల నారాయణరావు, బొడ్డేపల్లి నారాయణరావు, కోట గోవిందరావు, గుమ్మడి రాంబాబు, బొడ్డేపల్లి రమేష్ కుమార్, ఇంటలెక్చువల్ ఫామ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల రామకృష్ణ, జిల్లా యువజన అధ్యక్షులు మార్పు పృథ్వీ , సీపాన రామారావు,బగ్గు రామకృష్ణ, కూన రామ కృష్ణ , సిస్టు గోపి, చిన్ని జోగారావు, రౌతు శంకర రావు,టి కామేశ్వరి, ముత్త విజయ్ మామిడి కిరణ్ , వివిధ హోదాల్లో గల నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాపట్ల మండలంలో పంచాయతీ స్వంత ఆదాయ వనరులపై శిక్షణ కార్యక్రమం ప్రారంభం




**బాపట్ల సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 19 నుంచి 20 వరకు గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరుల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమం తొలి రోజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.రామకృష్ణ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల ఆదాయాన్ని పెంపొందించుకోవడానికి సృజనాత్మక చర్యలు చేపట్టాలని సూచించారు. పంచాయతీలకు స్వంత ఆదాయ వనరులు లభించేలా అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణకు మాస్టర్ ట్రైనర్‌గా జె.మరియమ్మ బోధన అందించగా, కార్యక్రమాన్ని మండల కార్యాలయ అధికారి ఓ.చక్రధర్ సమన్వయం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ పంచాయతీ సహాయకులు పాల్గొన్నారు.

## ఎస్టీ హాస్టల్స్ లో 16 నెలలుగా చెల్లించని మెస్ బిల్లులు.. మూసివేసే దశగా హాస్టళ్ళు


**28 నెలలుగా చెల్లించని హాస్టల్ అద్దె భవనాలు అద్దె**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ :** గత 16 నెలలుగా ఎస్టీ హాస్టల్స్ లో మెస్ బిల్లులు చెల్లించడం లేదని, అలాగే .. 28 నెలలుగా హాస్టల్ అద్దె భవనాలు అద్దె చెల్లించడం లేదని,దీనితో హాస్టళ్ళు మూసివేసే దశ లో ఉన్నాయని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలా వెంకటేష్ తో కలిసి మాట్లాడారు.16 నెలల నుంచి రాష్ట్రంలోనే ఎస్టీ హాస్టల్స్, మెస్ బిల్లులు కూరగాయల చిల్లులు నిత్యవసర వస్తువులు చిల్లులు డబ్బులు చెల్లించబడలేదు. దీని మూలంగా హాస్టల్లో నిర్వహించి లేక ఇబ్బంది గురియితునారు హాస్టల్ వార్డెన్లు విద్యార్థులు ఇబ్బంది కలగకుండా అప్పులు తెచ్చి హాస్టల్లోనూ అతి కష్టంగా నిర్వహిస్తున్నారు కానీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత గల ఈ సమస్యను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదు అప్పులకు వడ్డీలు కట్టలేక కూరగాయలు మాంసం గుడ్లు ఇతర నిత్యవసర వస్తువులు సప్లై చేసిన వారికి డబ్బులు ఇవ్వక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారన్నరు..ఎస్సీ/ఎస్టీ/బీసీ హాస్టల్ అని అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి అద్దె భవనాలు యజమానులకు గత 28 నెలలుగా అద్దె బిల్లులు చెల్లించడం లేదు టోకెన్లు కూడా జారీ చేశారు కానీ బిల్లులు పాస్ చేయడం లేదు దీని మూలంగా ట్యాంకులో అప్పులు తెచ్చి భవనాలు కట్టిన వారికి బ్యాంకు చేస్తులు కట్టకపోవడంతో బ్యాంకుల భవనాలు స్వాధీనం చేసుకొని వేలం వేస్తాం అంటున్నారు.

బిజినెస్

## అమెరికాతో టారిఫ్ సమస్యలకు 8-10 వారాల్లో పరిష్కారం



అమెరికా ప్రభుత్వం విధించిన అధిక సుంకాలు మరో రెండు నెలల్లో పరిష్కారమవుతాయని ప్రధాన ఆర్థిక సలహాదారు వి అనంత నాగేశ్వరన్ అన్నారు. గురువారం కోల్‌కతాలో జరిగిన భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. రెండు ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి ఇవి సానుకూలంగానే ఉన్నాయి. ఇరు దేశాలు పరస్పర ప్రయోజనాలతో వాణిజ్య ఒప్పందం కోసం కృషి చేస్తున్నాయి. రష్యా చమురు కొనుగోళ్ల కారణంగా విధించిన అదనపు 25 శాతం టారిఫ్‌పై తుది నిర్ణయం తీసుకోవడమే కాకుండా పరస్పర సుంకాల రేటును ఇప్పుడున్న 25 శాతం నుంచి దాదాపు 10-15 శాతానికి తగ్గించే అవకాశం ఉంది. రాబోయే 8-10 వారాల్లోగా భారతీయ వస్తువులపై అమెరికా విధించిన టారిఫ్‌కు పరిష్కారం లభిస్తుందని అనంత నాగేశ్వరన్ అభిప్రాయపడ్డారు. కాగా, ఈ ఏడాది ఆగష్టులో అమెరికా భారత ఎగుమతులపై అదనంగా 25 శాతం సుంకాన్ని విధించింది. దీంతో మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరుకుంది. అమెరికా ఆంక్షలు ఉన్నప్పటికీ, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని భారత్ రష్యా చమురు కొనుగోలును కొనసాగిస్తోంది. అమెరికా నిర్ణయం వల్ల భారత ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడింది. ఫలితంగా జూలైలో 8.01 బిలియన్ డాలర్లు(రూ. 70 వేల కోట్లు) నుంచి ఆగష్టులో 6.86 బిలియన్ డాలర్ల(రూ. 60 వేల కోట్ల)కు చేరాయి.

## క్రెడిట్ కార్డు యూజర్లకు బ్యాడ్ న్యూస్.. రెంట్ పేమెంట్స్ ఆపేసిన ఫిన్‌టెక్





క్రెడిట్ కార్డ్.. ఈ రోజుల్లో ఇది చాలా కామన్ గా దాదాపు ఉద్యోగులందరి వద్ద ఉంటోంది. వచ్చే జీతం సరిపోక.. ఇతర అవసరాల కోసం క్రెడిట్ కార్డు నుంచి డబ్బు తీసుకుని వాడుకునే వారెందరో ఉన్నారు. అయితే ఇందులో ఉండే రెంట్ పేమెంట్ ఆప్షన్ ను భారీస్థాయిలో వినియోగిస్తూ.. నగదు కొరత అవసరాలను తీర్చుకుంటున్నారు. క్రెడిట్ కార్డు ద్వారా మరో అకౌంట్ కు అమౌంట్ ను ట్రాన్స్ఫర్ చేసి.. తమ అవసరాలను తీర్చుకుంటున్నారు. దీనిపై ఆర్బీఐ తాజాగా ఇచ్చిన నోటిఫికేషన్ తో ఆ సేవలకు బ్రేక్ పడినట్లయింది. ప్రముఖ ఫిన్ టెక్ సంస్థలైన ఫోన్ పే, పేటీఎం, క్రెడ్.. రెంట్ పేమెంట్ సేవల్ని ఆపివేశాయి. దీంతో క్రెడిట్ కార్డు దారులు ఆల్టర్నేటివ్ ఆప్షన్స్ ను చూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. క్రెడిట్ కార్డు దారులు రెంట్ పేమెంట్ ఆప్షన్ ద్వారా తమ నగదు అవసరాలను తీర్చుకుంటున్నారన్న విషయాన్ని కొన్నిబ్యాంకులు ముందుగానే గుర్తించాయి. ఎణఖీజ, ×జ×జ× వంటి సంస్థలు ఈ తరహా చెల్లింపులకు 1 శాతం ఫీజును వసూలు చేస్తున్నాయి. పైగా రివార్డు పాయింట్లను కూడా ఆపేశాయి. కొన్ని ఫిన్ టెక్ సంస్థలు సైతం కొన్నాళ్లు ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు రెంట్ పేమెంట్ ఆప్షన్ ను ఆపి.. స్ట్రిక్ట్ కేవైసీ రూల్స్ తో తిరిగి ప్రారంభించాయి.

# హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలపై అదానీ గ్రూప్‌కు సెబీ క్లీన్ చిట్



అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ చేసిన స్టాక్ మానిప్యులేషన్ ఆరోపణలపై బిలియనీర్ గౌతమ్ అదానీ, ఆయన గ్రూప్‌పై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గురువారం క్లీన్‌చిట్ ఇచ్చింది. అదానీ గ్రూప్ దాని లిస్టెడ్ కంపెనీలలోకి నిధులను మళ్లించినట్టు ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొంది. చేసిన ఆరోపణలను హిండెన్‌బర్గ్ రుజువు చేయలేకపోయిందని స్పష్టం చేసింది. రెండు వేర్వేరు ఆర్డర్లలో.. ఇన్‌సైడర్ ట్రేడింగ్, మార్కెట్ మానిప్యులేషన్, పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనల ఉల్లంఘనల ఆరోపణలపై సమగ్ర దర్యాప్తు జరిగిందని, అవన్నీ నిరాధారమైనవని తేలాయని సెబీ వెల్లడించింది. 2023, జనవరిలో అదానీ గ్రూప్ షేర్ల ధరలను మేనిప్యూలేట్ చేస్తోందని, అకౌంటింగ్ మోసాలకు పాల్పడుతోందని హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్‌లోని వివిధ కంపెనీల నుంచి నిధులను స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ చేసిన అదానీ పవర్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్‌కు నిధులు సమకూర్చడానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్, మైల్‌స్టోన్ ట్రేడ్‌లింక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రెహ్వార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్‌లను ఒక మార్గంగా ఉపయోగించారని ఆరోపించింది. అదానీ గ్రూప్ కంపెనీలతో జరిగిన లావాదేవీలలో ఎటువంటి నిబంధనల ఉల్లంఘనా జరగలేదని సెబీ బోర్డు సభ్యుడు కమలేష్ సి వర్ష్ణే అన్నారు. పెట్టుబడిదారులను తప్పుదారి పట్టించే సెక్యూరిటీలు లేదా నియంత్రణను స్వాధీనం చేసుకోవడంలో ఎటువంటి ఉల్లంఘనలు లేవని కూడా సెబీ గుర్తించింది. కాబట్టి అదానీ సంస్థలు లేదా నిర్వాహకులపై బాధ్యులను చేయడానికి లేదా జరిమానాలు విధించడానికి ఎటువంటి ఆధారాలు లేవని సెబీ నిర్ధారించింది. అదానీ గ్రూప్ రుణాలను వడ్డీతో సహా తిరిగి చెల్లించిందని, ఎక్కడా కూడా నిధులను పక్కదారి పట్టించిన ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అప్పట్లో హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణల కారణంగా అదానీ గ్రూప్ భారీగా సంపదను కోల్పోయింది. ఆ సమయానికి ప్రపంచంలోనే మూడో అత్యంత సంపన్న వ్యక్తిగానూ ఎదుగుతున్న గౌతమ్ అదానీ ఒక్కసారిగా టాప్-10 దిగువకు పడిపోయారు. అదానీ గ్రూప్ సంపద 150 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువగానే క్షీణించింది. ఆ తర్వాత అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడినట్టు ఆధారాలు లభించలేదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ కూడా నివేదికను ఇచ్చింది. ఆ తర్వాత నుంచే కుప్పకూలిన అదానీ గ్రూప్ షేర్లు క్రమంగా నిలదొక్కుకున్నాయి. ఇప్పుడు సెబీ ఇచ్చిన క్లీన్ చిట్‌తో కంపెనీ షేర్లు మళ్లీ పుంజుకునే అవకాశాలు ఉన్నాయి.

## పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త చెప్పిన కేంద్రం



దేశంలోని కోట్లాది పీఎఫ్ ఖాతాదారులకు కేంద్రం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల భవిష్య నిధి (పీఎఫ్) ఖాతాదారులు తమ పాస్‌బుక్ వివరాలను మరింత సులభంగా తెలుసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మేరకు పాస్‌బుక్ లైట్ అనే పేరుతో ఈపీఎఫ్ ఒక కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ కొత్త విధానాన్ని కేంద్ర కార్మిక శాఖామంత్రి మాన్సుక్ మాండవీయ ప్రకటించారు. ఇంతకాలం పీఎఫ్ సభ్యులు తమ పాస్‌బుక్ వివరాలను తెలుసుకోవాలంటే మెంబర్ పోర్టల్లో లాగిన్ అయి, అక్కడి నుంచి ప్రత్యేకంగా పాస్‌బుక్ పోర్టల్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఈ ప్రక్రియను సులభతరం చేస్తూ, ఇప్పుడు మెంబర్ పోర్టల్లోనే నేరుగా పాస్‌బుక్ లైట్ ద్వారా తమ కంట్రిబ్యూషన్లు, విత్ డ్రాయల్స్, బ్యాలెన్స్ వంటి ముఖ్యమైన వివరాలను తెలుసుకోవచ్చు. అయితే, గ్రాఫికల్ డిస్‌ప్లేతో కూడిన పూర్తిస్థాయి పాస్‌బుక్ కోసం పాత పోర్టల్ కూడా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ నూతన విధానంతో పీఎఫ్ బదిలీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత వస్తుందని, తమ బ్యాలెన్స్, సర్వీస్ కాలాన్ని సరిగ్గా బదిలీ చేశారో లేదో సభ్యులు సులభంగా నిర్ధారించుకోవచ్చని ప్రభుత్వం తెలిపింది. మరో ముఖ్యమైన సంస్కరణలో భాగంగా, పీఎఫ్ క్లెయిమ్ ఆమోద ప్రక్రియను కూడా వేగవంతం చేశారు. గతంలో పీఎఫ్ బదిలీలు, సెటిల్మెంట్లు, అడ్వాన్సుల వంటివాటికి ఉన్నతాధికారుల నుంచి పలు దశల్లో ఆమోదం అవసరం కావడంతో జాప్యం జరిగేది. ఇప్పుడు ఈ ఆమోద ప్రక్రియను సరళీకృతం చేసి, క్లెయిమ్‌లను వేగంగా పరిష్కరించేందుకు వీలు కల్పించారు. దీనివల్ల సభ్యులకు సేవలు త్వరగా అందడంతో పాటు, క్షేత్రస్థాయి కార్యాలయాల్లో జవాబుదారీతనం పెరుగుతుందని అధికారులు వివరించారు. మొత్తంగా ఈ నూతన సంస్కరణలన్నీ సభ్యుల సౌలభ్యం, పారదర్శకత, సంతృప్తిని పెంచడమే లక్ష్యంగా ప్రవేశపెట్టినట్లు ఈపీఎఫ్ఎ వెల్లడించింది.

స్పోర్ట్స్

# ఫైనల్‌లో తడబడ్డ నీరజ్ చోప్రా




ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత జావెలిన్ అభిమానులకు ఈసారి నిరాశ మాత్రమే మిగిలింది. దేశం ఆశలు పెట్టుకున్న స్టార్ అథ్లెట్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా ఈ టోర్నీలో తన సామర్థ్యానికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. మరోవైపు, జావెలిన్ విభాగంలో బరిలోకి దిగిన మరో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ కూడా తృటిలో పతకాన్ని కోల్పోయాడు. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక ఈవెంట్‌లో జావెలిన్ విభాగంలో భారత్‌కు ఒక్క పతకం కూడా దక్కలేదు.గురువారం టోక్యో వేదికగా జరిగిన పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో మొత్తం 12 మంది అథ్లెట్లు పోటీపడ్డారు. అయితే, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన నీరజ్ తన స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోయాడు. తన ఆరు ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా 85 మీటర్ల మార్కును దాటలేకపోయాడు. రెండో ప్రయత్నంలో విసిరిన 84.03 మీటర్లే అతని అత్యుత్తమ త్రోగా నిలిచింది. మూడో, ఐదో ప్రయత్నాల్లో ఫౌల్స్ చేయడంతో ఒత్తిడికి గురైన నీరజ్, చివరికి ఎనిమిదో స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గతంలో ఒలింపిక్స్‌తో పాటు పలు అంతర్జాతీయ వేదికలపై అద్భుతాలు చేసిన నీరజ్, ఈసారి విఫలమవడం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. అయితే, ఇదే ఈవెంట్‌లో మరో భారత అథ్లెట్ సచిన్ యాదవ్ తన ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షించాడు. అంచనాలకు మించి రాణించిన సచిన్, తన అత్యుత్తమ ప్రయత్నంలో 86.27 మీటర్ల దూరం జావెలిన్‌ను విసిరి నాలుగో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన థాంప్సన్ 86.67 మీటర్లతో కాంస్య పతకాన్ని గెలుచుకోగా, సచిన్ కేవలం 40 సెంటీమీటర్ల స్వల్ప తేడాతో పతకాన్ని కోల్పోయారు. పతకం చేజారినప్పటికీ, అతని పోరాటపటిమపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. సచిన్ ప్రదర్శన భారత అథ్లెటిక్స్ భవిష్యత్తుపై కొత్త ఆశలు రేకెత్తించింది.

## ఆఫ్ఘనిస్తాన్‌పై శ్రీలంక ఘన విజయం




అబుదాబి వేదికగా జరుగుతున్న ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో శుక్రవారం ఆసక్తికరమైన మ్యాచ్ జరిగింది. అబుదాబిలోని ప్రసిద్ధ షేక్ జాయెద్ స్టేడియంలో శ్రీలంక-ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య జరిగిన ఈ పోరు క్రికెట్ అభిమానులను ఉత్కంఠకు గురి చేసింది. టాస్ గెలిచిన ఆఫ్ఘనిస్తాన్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ప్రారంభంలోనే శ్రీలంక బౌలర్లకు బలమైన ప్రతిఘటన ఇవ్వాలని ఆఫ్ఘన్ బ్యాట్స్‌మన్‌లు ప్రయత్నించినప్పటికీ, కీలక సమయాల్లో వికెట్లు కోల్పోవడంతో జట్టు పీడనానికి లోనైంది. శ్రీలంకకు విజయం అందించిన ప్రధాన ఆయుధంగా నువాన్ తుషారా నిలిచాడు. తన వేగం, లైన్-లెంగ్త్, అద్భుతమైన వేరియేషన్లతో ఆఫ్ఘన్ బ్యాటింగ్‌ను చిత్తుచేసి, కీలక వికెట్లు పడగొట్టాడు. పవర్ ప్లే ముగిసేలోపు రెండు టాప్ ఆర్డర్ వికెట్లు కూల్చిన తుషారా, మధ్య ఓవర్లలో కూడా అదే రీతిలో దాడి కొనసాగించాడు. అతని స్పెల్ వల్ల ఆఫ్ఘనిస్తాన్ పెద్ద స్కోరు వైపు సాగడంలో విఫలమైంది. బంగ్లాదేశ్ కూడా ఇప్పుడు సూపర్-4కు అర్హత సాధించింది. అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఆఫ్ఘనిస్తాన్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది.ముందుగా బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. అఫ్గానిస్తాన్ బ్యాటర్ మహమ్మద్ నబీ ఆఖరి ఓవర్‌లో వీరవిహారం చేశాడు. తన అనుభవాన్ని రంగరించి, వరుస సిక్సర్లతో జట్టు స్కోరును అమాంతం పెంచాడు. అయితే, ఆఫ్ఘన్ బౌలర్లు ఈ స్కోరును కాపాడుకోలేకపోయారు. శ్రీలంక 18.4 ఓవర్లలో 171 పరుగులు చేసి మ్యాచ్‌ను గెలుచుకుంది. శ్రీలంక విజయానికి కుశాల్ మెండిస్ హీరోగా నిలిచాడు. ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కుశాల్ మెండిస్ హీరో. మెండిస్ 52 బంతుల్లో 74 పరుగులు చేశాడు. తన ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు కూడా బాదాడు. మెండిస్‌తో పాటు శ్రీలంక తరపున కుశాల్ పెరీరా కూడా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. పెరీరా 20 బంతుల్లో 28 పరుగులు చేయగా, చరిత్ అసలంక 12 బంతుల్లో 17 పరుగులతో ఆఫ్ఘనిస్తాన్ ఆశలను దెబ్బతీశాడు. చివరికి, కమిందు మెండిస్ కూడా 13 బంతుల్లో 26 పరుగులు చేశాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు స్పిన్ బౌలింగ్‌కు ప్రసిద్ధి చెందింది. కానీ ఈ డూ-ఆర్-డై మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ బౌలింగ్ తేలిపోయింది.

# ఐపీఎల్ జట్లు కూడా పాక్‌ను ఓడించగలవు



ఆసియా కప్ 2025 లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్ ఎప్పటిలాగే అభిమానుల్లో విశేష ఆసక్తిని రేపింది. రెండు జట్ల మధ్య జరిగే ప్రతి పోటీ క్రికెట్ మాత్రమే కాకుండా భావోద్వేగాలకు, గర్వానికి ప్రతీకగా మారిపోతుంది. ఈసారి కూడా అదే స్థాయి హైప్ ఉండగా, చివరికి టీమిండియా అద్భుత ప్రదర్శనతో ఘనవిజయం సాధించింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో సమష్టిగా రాణించిన భారత ఆటగాళ్లు, పాక్ జట్టును చిత్తు చేశారు. ఈ విజయం తర్వాత భారత్‌లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా పాక్ జట్టు ప్రదర్శనపై అభిమానులు, విశ్లేషకులు సోషల్ మీడియాలో విమర్శలు కురిపిస్తున్నారు. అంచనాలకు తగ్గట్టుగా ఆడలేకపోవడమే కాకుండా, ముఖ్యమైన సమయంలో తడబడటం పాక్ జట్టు వైఫల్యానికి కారణమని అనేక మంది అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలో భారత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ సంచలన వ్యాఖ్యలు చేస్తూ పాకిస్థాన్ జట్టును తీవ్రంగా ఏకిపారేశారు. ఈ వ్యాఖ్యలు తరచూ భారత జట్టుపై విమర్శలు చేసే షాహిద్ అఫ్రిదికి గట్టి సమాధానం ఇచ్చినట్లుగా తెలుస్తోంది.ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఇర్ఫాన్ పఠాన్ పాకిస్థాన్ జట్టు బలహీనతను ఎత్తి చూపారు. భారతదేశంలో ఉన్న చాలా డొమెస్టిక్ జట్లు.. ఉదాహరణకు ముంబై, పంజాబ్ వంటి జట్లు కూడా పాకిస్థాన్ జట్టును ఓడించగలవని ఆయన అన్నారు. అంతే కాకుండా చాలా ఐపీఎల్ జట్లు కూడా పాకిస్థాన్ ను ఈజీగా ఓడించగలవని పేర్కొన్నారు. ఈ కామెంట్స్‌తో పాకిస్థాన్ జట్టు అంతర్జాతీయ స్థాయిలో పోటీపడడానికి ఇంకా చాలా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఇర్ఫాన్ పఠాన్ సూచించారు.దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్థాన్ జట్టును కేవలం 127 పరుగులకే కట్టడి చేశారు. పాకిస్థాన్ బ్యాటింగ్ లైనప్‌లో షాహీన్ అఫ్రిది మినహా ఎవరూ పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం భారత బ్యాటర్లు లక్ష్యాన్ని కేవలం 15.5 ఓవర్లలోనే ఛేదించి విజయఢంకా మోగించారు. అభిషేక్ శర్మ తొలి రెండు బంతుల్లోనే 10 పరుగులు చేసి మ్యాచ్ పై తమ పట్టును చూపించారు. ఈ గెలుపు భారత్ ఆత్మవిశ్వాసాన్ని పెంచగా.. పాకిస్థాన్ జట్టు తమ ఆటతీరుపై ఆలోచించుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

# ఓజీ ప్లానింగ్ అదరహో..




ఈ మధ్య పెద్ద సినిమాల రిలీజ్ ప్లానింగ్ సరిగా లేకపోవడం వల్ల వాటి ఓపెనింగ్స్ విషయంలో కొంత ఇబ్బంది తప్పడం లేదు. సెన్సార్ చేయించడంలో ఆలస్యం చేస్తున్నారు. అలాగే అదనపు రేట్లు, షోల కోసం ప్రభుత్వాల నుంచి జీవోలు తెప్పించుకోవడంలోనూ ఆలస్యం అవుతోంది. దరఖాస్తు ఆలస్యంగా చేస్తున్నారా.. అక్కడ ప్రభుత్వాల వైపు నుంచి ఆలస్యం జరుగుతోందా తెలియడం లేదు కానీ.. చాలా సినిమాలకు రిలీజ్‌కు రెండు మూడు రోజుల ముందు వరకు క్లియరెన్స్ రావట్లేదు. దీంతో బుకింగ్స్ బాగా లేటుగా మొదలు పెడుతున్నారు. దీని వల్ల జనాల సమయం వృథా అవుతోంది. అడ్వాన్స్ బుకింగ్స్‌లో కూడా కోత పడుతోంది. అదనపు రేట్లు, షోల వల్ల వచ్చే ప్రయోజనం కూడా దెబ్బ తింటోంది. హరిహర వీరమల్లు, వార్-2, కూలీ.. లాంటి క్రేజీ సినిమాల విషయంలో వాటి మేకర్స్ ఇలాగే ఇబ్బంది పడ్డారు. ఐతే టాలీవుడ్ నెక్స్ట్ బిగ్ రిలీజ్ 'ఓజీ' మేకర్స్ మాత్రం ఆ తప్పు చేయలేదు. ఈ సినిమాకు ఏపీలో వారం ముందే రేట్లు, షోలకు సంబంధించిన జీవో వచ్చేసింది. డిస్ట్రిబ్యూటర్లు చాలా ముందుగానే ప్రిమియర్స్‌కు సన్నాహాలు చేసుకుంటున్నారు. మిగతా షోలకు కూడా పర్ఫెక్ట్ ప్లానింగ్ జరుగుతోంది. తెలంగాణలో అదనపు రేట్లు, షోలకు అనుమతులు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. చారిత్రక నేపథ్యం ఉన్న సినిమా అనే కారణంతో 'వీరమల్లు'కు ఛాన్స్ ఇచ్చారే తప్ప.. 'ఓజీ'కి ఆ అవకాశం ఉండకపోవచ్చు.

# వెరైటీ ఫోజులతో రాశి సింగ్ అందాలు..



# లెజెండరీ స్టార్లను ఇలా గుర్తు చేసుకోవాలి



ఇప్పటి ట్రెండ్ ఎలా ఉందంటే రీ రిలీజులకు సైతం రెగ్యులర్ టికెట్ రేట్లు పెట్టి దోచేసుకుంటున్నారు. కొందరైతే ఇంకో మెట్టు పైకెక్కి నూటా యాభై రూపాయలు ఉన్న చోట ప్రభుత్వ గరిష్ట పరిమితి ఉంది కదాని రెండు వందల దాకా పెట్టేసి అభిమానుల ఎమోషన్లను క్యాష్ చేసుకుంటున్నారు. ఈ మధ్య ఆర్టిసి క్రాస్ రోడ్స్ లో ఇదో నిత్య కృత్యంగా మారిపోయింది. అందుకే సామాన్య ప్రేక్షకులు మాకొద్దు ఈ పాత సినిమాలంటూ యూట్యూబ్, ఓటిటిలో చూసుకుంటున్నారు. ఇది గుర్తించారు కాబోలు అక్కినేని ఫ్యాన్స్ ఒక మంచి ఆలోచన చేశారు. అక్కినేని నాగేశ్వరరావు గారి 101వ జయంతి సెప్టెంబర్ 20 అంటే శనివారం వస్తోంది. ఈ సందర్భంగా ఏఎన్ఆర్ ఎవర్ గ్రీన్ క్లాసిక్స్ ని ఎంపిక చేసిన ప్రధాన నగరాల్లో ఉచితంగా ప్రదర్శించబోతున్నారు. వైజాగ్, విజయవాడ, హైదరాబాద్, ఒంగోలు తదితర ప్రాంతాల్లో పైసా ఖర్చు లేకుండా ప్రేమాభిషేకం, డాక్టర్ చక్రవర్తి లాంటి క్లాసిక్స్ ని చూసేయవచ్చు. బుక్ మై షోలో చేసుకున్నా ఎలాంటి రుసుము ఉండదు. లేదా నేరుగా థియేటర్ కు వెళ్లినా ఫ్రీగా కుర్చీలో కూచుని చూసేయడమే. అక్కినేని ఫ్యాన్స్ ఎప్పటికీ మర్చిపోలేని ఆణిముత్యాల్లాంటి సినిమాలవి. ముఖ్యంగా ప్రేమాభిషేకంకు కల్ట్ ఫాలోయింగ్ ఉంది. నలభై సంవత్సరాల పాత సినిమా అయినా సరే పాటలు ఇప్పటికీ వినగానే ఊపేస్తాయి. ఇలాంటి ప్రదర్శనలు మొదటిసారి కాదు. గతంలో ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా ఆయన నటించిన మూడు వందల పైచిలుకు సినిమాలను రోజుకు ఒకటి చొప్పున గుంటూరు పెమ్మసాని థియేటర్ లో ఏడాది పాటు వేశారు.




# కేరళలో తీసిన తెలుగు మూవీ.. టీజర్ రిలీజ్

గతేడాది రిలీజైన 'క' సినిమాతో కిరణ్ అ?బ్బవరం.. చాన్నాళ్ల తర్వాత ఓ హిట్ అందుకున్నాడు. కానీ ఈ ఏడాది 'దిల్ రుబా'తో ఫ్లాప్ చవిచూశాడు. ప్రస్తుతం మూడు చిత్రాల్లో నటిస్తున్నాడు. వీటిలో ఒకటి 'కె ర్యాంప్'. జైన్స్ నాని అనే దర్శకుడు ఈ మూవీ తీస్తున్నాడు. దీపావళికి సినిమా థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలోనే తాజాగా టీజర్ రిలీజ్ చేశారు. ఒకటి రెండు బూతులు, లిప్ కిస్‌లతో యూత్‌ని ఆకట్టుకునేలానే ఉంది. ఈ సినిమా షూటింగ్ అంతా కేరళలోనే తీసినట్లు టీజర్ బట్టి అర్థమైంది. టీజర్ బట్టి చూస్తే రొటీన్ స్టోరీలానే అనిపిస్తుంది కానీ కామెడీ కాస్త ఎక్కువగానే ఉండనుందని అనిపిస్తుంది. ఇందులో కిరణ్ సరసన యుక్తి తరేజా హీరోయిన్‌గా చేసింది. అక్టోబరు 18న మూవీ థియేటర్లలోకి రానుంది. మరి ఈసారి కిరణ్ ఏం చేస్తాడో చూడాలి?




# 'కాంతార: చాప్టర్ 1' ట్రైలర్‌కు ముహూర్తం ఫిక్స్..

కన్నడ నుంచి రాబోతున్న ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో 'కాంతార: చాప్టర్ 1' ఒకటి. కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం కాంతార సినిమాకు ప్రీక్వెల్‌గా వస్తుంది. ఈ సినిమాని హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తుండగా.. రుక్మిణి వసంత్ కథానాయికగా నటిస్తుంది. వరల్డ్‌వైడ్‌గా అక్టోబర్ 02 ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్ మొదలుపెట్టారు మేకర్స్. ఇందులో భాగంగానే తాజాగా ట్రైలర్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా ట్రైలర్‌ను సెప్టెంబర్ 22న మధ్యాహ్నం 12.45 గంటలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. దాదాపు రూ. 400 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల కాబోతుంది.

# స్టార్ హీరో సినిమా ఆఫర్ అయినా పాత్ర నచ్చకపోతే చెయ్యను



రీసెంట్‌గా 'హృదయపూర్వం' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ అందుకున్న హీరోయిన్ మాళవిక మోహనన్.. ఓ ఇంటర్వ్యూలో పాల్గొని పెద్ద సినిమాల్లో కాదు.. పాత్ర బలంగా ఉన్నా సినిమాలు చేయాలని ఉందటూ చెప్పుకొచ్చింది. 'ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన మొదట్లో ఎవరైనా స్టార్ హీరోలు, స్టార్ డైరెక్టర్స్ సినిమాలో చాన్స్ వస్తే చేయాలి అనుకుంటారు. అలా చేస్తే కెరీర్‌లో తొందరగా ఫేమ్ వస్తుందని భావిస్తారు. కానీ కాలక్రమేనా ఆ ఆలోచనలో మార్పు వస్తుంది. నేను మొదట్లో అలాగే అనుకునే దాన్ని. కానీ ఇప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో గుర్తిండిపోయే పాత్రలు చేస్తూ హీరోయిన్‌గా మంచి గుర్తింపు తెచ్చుకోవాలి అనుకుంటున్నా. పెద్ద సినిమాలో ఆఫర్ వస్తే జాయిన్ కావచ్చు కానీ.. అది గుర్తింపు లేని పాత్ర అయితే ప్రేక్షకులు మనల్ని అంగీకరించరు. అందుకే అవకాశాలు రావడం కాస్త ఆలస్యం అయినా మంచి కథ ఎంచుకుని, స్ట్రాంగ్ పాత్రతో ప్రేక్షకులను అలరించాలి అనుకుంటున్నా. బాలీవుడ్‌లో కూడా అలాంటి కథలనే ఎంచుకునేందుకు ప్రయత్నిస్తున్నా' అని తెలిపింది మాళవిక. ప్రజెంట్ మాళవిక మోహనన్ చేతిలో ప్రభాస్ 'రాజాసాబ్', కార్తీ 'సర్దార్ 2' వంటి చిత్రాలు ఉన్నాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com